

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం ॥ అక్టోబర్ 2023    16 పేజీలు


## అందుబాటులోకి సీ-విజిల్, ఈ-సువిధ యాప్‌లు

ఎన్నికల ఫిర్యాదులు, నామినేషన్ ప్రక్రియకు ఉపయోగం

సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య




2లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఎన్నికల ఫిర్యాదులు, అనుమతులు, నామినేషన్ ప్రక్రియలను సులభతరం చేసేలా సీ-విజిల్, ఈ-సువిధ యాప్‌లను అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ..

## హన్మకొండ జిల్లాలో రెచ్చిపోతున్న మైనింగ్

# మాఫియా



2లో..

నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ యజమానులు

- పొడవుతున్న పచ్చని పంటలు.. పుడమి తల్లిని సైతం వదలని మట్టి అక్రమార్కులు
- మామూళ్ల మత్తులో ఉన్నతాధికారి
- మాఫియా గ్యాంగ్ అంతా అధికార పార్టీ బినామీలే

హన్మకొండ, ప్రభాతవార్త ప్రతినిధి

సహజ వనరులైన గుట్టలతో పాటు వనరులను కాజేస్తూ పుడమి తల్లి గుండెలపై గుణపాలను దించుతూ మట్టిని సైతం వ్యాపారం చేస్తూ ప్రభుత్వ ప్రైవేట్ భూముల్లో నిబంధలకు విర్దుంగా మట్టిని తిస్తూ అక్రమ వ్యాపారం చేస్తూ రోజురోజుకు రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియాతో అధికారులు చేతులు కలిపి మట్టి అక్రమార్కులతో పాటు క్రషర్ యజ మానులకు సహకరిస్తూ హన్మకొండ జిల్లా మైనింగ్ అధికారి మామూళ్ల మత్తులో తులు తూగు తున్నారని బహటంగా... భూములతో పాటు..

వివరాలు 2 లో..

## అధికారులు, సిబ్బందికి ఎన్నికల నియమావళిపై అవగాహన




# ఎన్నికల... కమిషన్ నిబంధనలు పాటించండి

ఈఆర్‌ఓ, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా



పోచమ్మ మైదాన్, అక్టోబర్ 09, ప్రభాతవార్త

రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం నోటిషి కేషన్ సోమవారం విడుదల చేసిన సందర్భంగా ఎన్నికల కమిషన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఈఆర్‌ఓ, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసిసి) అవగాహనపై అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈఆర్‌ఓ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన 24 బల్దియా పరిధిలోని నియోజకవర్గాల పరిధిలోని గల ప్రభుత్వ,విశ్రాంత గృమాలు, పాఠశాలలు, విద్యాసంస్థలపైన ఉన్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, బ్యానర్లు, పోస్టర్లు, పెయింటింగ్‌లు వెంటనే తొలగించాలన్నారు. పరకాల నియోజకవర్గానికి చెందిన 3 డివిజన్‌లు...

16లో..

## గిరిజన కళాశాలకు ప్రగతి వెలుగులు



మేడారం, ప్రభాతవార్త : గిరిజన కళాశాలకు ప్రగతి వెలుగులు సంతరించు కుంటున్నాయి. విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యంగా...

- బాలికల చదువులకు అధికారులు భరోసా
- నూతన భవన నిర్మాణంలో రెండు విధాలుగా సౌకర్యాలు
- మరుగుదొడ్లు వంటషెడ్డు, డైనింగ్‌హాల్ ఏర్పాటు కావాలి
- ఐటిడీఏ ఇంజనీరింగ్ అధికారుల చొరవే ముఖ్యం

# ఎన్నికల నియమావళిని... ఉల్లంఘించొద్దు

2లో..

రాజకీయ నాయకుల సమావేశంలో కలెక్టర్ శశాంక



2 లో..

మహబూబాబాద్, అక్టోబర్10, ప్రభాతవార్త

జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా సహకరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఎన్నికలకోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి ప్రకారం వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో నిబందరలకు విరుద్దంగా చేపట్టకూడని కార్యక్ర మాలతో పాటు వ్యవహరించాల్సిన తీరుపై..

## ఎన్నికల ఏర్పాట్లను సమర్ధవంతంగా నిర్వహించాలి

మరిపెడ, అక్టోబర్10, ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో విదులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పూర్తిస్థాయిలో వసతులను ఏర్పాటు..




2 లో..

# హన్మకొండ జిల్లాలో రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా

హన్మకొండ, ప్రభాతవార్త ప్రతినిధి

**మొదటి పేజి తరువాయి :** సహజ వనరులైన గుట్టలతో పాటు వనరులను కాజేస్తూ పుడమి తల్లి గుండెలపై గుణపాలను దించుతూ మట్టిని సైతం వ్యాపారం చేస్తూ ప్రభుత్వ ప్రైవేట్ భూముల్లోనిబంధలకు విర్ధుంగా మట్టిని తిస్తూ అక్రమ వ్యాపారం చేస్తూ రోజురోజుకు రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియాతో అధికారులు చేతులు కలిపి మట్టి అక్రమార్కులతో పాటు క్రషర్ యజమానులకు సహకరిసూ్త హన్మకొండ జిల్లా మైనింగ్ అధికారి మామూళ్ల మత్తులో తులుతూగుతున్నారని బహటంగా విమర్శలు వెలువెత్తుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న గుట్టలను నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ యజమానులు మింగుతూ పరిసర ప్రాంతాల రైతుల పచ్చని పంటలు నాశనం అవుతూ వారు నష్టపో తున్నప్పటికీ క్రషర్ యజమానులపై



సంబంధిత అధికారులు చర్యలు తీసుకో కపోవడంపై అంతర్యం ఏమిటని రైతులు ప్రశ్నిస్తు న్నారు. కాగా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, ఆసైడ్డ్ భూములతో పాటు సన్నచిన్న కారు రైతులను ప్రలోభాలకు గురి చేసి వారి భూములను సైతం లీజుకు తీసుకుని మైనింగ్, రెవెన్యూ శాఖల నుండి ఎలాంటి లేకుండా అక్రమంగా వేలక్యూబిక్ మీటర్ల లోతు మట్టిని తీస్తూ మట్టి యాఫియా వందల ట్రిప్పులతో సిటీకి బడా కాంట్రాక్టర్ పనులకు తరలిస్తూ కోట్ల రూపా యలను దండు కుంటు న్నారు. మట్టి, మైనింగ్ మాఫియా గ్యాంగ్ స్టార్స్ అంతా అధికార పార్టీ నేతల బినామీలు కావడం గమనార్హం. క్రషర్స్ అన్ని వందల టిప్పర్లు అన్ని బడా కాంట్రాక్టర్లలైన అధికార పార్టీ ఎమ్మెల్యేలే కావడం విశేషం. కాగా హన్మకొండ జిల్లా మైనింగ్ ఉన్నత అధికారితో పాటు రెవెన్యూ సంబంధిత అధికారులు ప్రతి నెల మామూళ్లు తీసు కుంటూ ఇట్టి మాఫియాను చూసి చూడనట్లు వ్యవహరించక పోవడంతో జిల్లా పై ఉన్నత అధి కారులు కాసులకు కక్కుర్తి పడ్డారనే విమర్శలు వెలువెత్తు తున్నాయి. మట్టి, మైనింగ్ మాఫియా అగడాలను అరికట్టాలని కలెక్టర్‌ను జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# అందుబాటులోకి సీ-విజిల్, ఈ-సువిధ యాప్‌లు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

**మొదటి పేజి తరువాయి :** ఎన్నికల ఫిర్యాదులు, అనుమతులు, నామి నేషన్ ప్రక్రియలను సులభతరం చేసేలా సీ-విజిల్, ఈ-సువిధ యాప్‌లను అందు బాటులోకి తీసుకరావడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. మంగళ వారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, డీసీపీ సీతారాం, జిల్లా ఉప ఎన్నికల అధికారిని సుహాసినలతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఫిర్యా దులు, అనుమతులు, నామినేషన్ ప్రక్రియ లను సులభతరం చేసేలా సీ-విజిల్, ఈ-సువిధ యాప్‌లను అందుబాటులోకి తీసుక రావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ-సువిధ యాప్ ద్వారా పార్టీ సమావేశాలకు సంబంధించి ముందస్తు అనుమతులు పొందవచ్చని, అదేవిధంగా నామినేషన్ కూడా ఈ -సువిధ యాప్ ద్వారా వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్



కల్పించిందన్నారు. పొలిటికల్ పార్టీలకు చెందిన వారి బూత్‌స్థాయి ఏజెంట్ల వివరాలను సమర్పిం చాలని కోరారు. ప్రచారాలను ఎప్పటికప్పుడు కమిటీల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రింటింగ్‌ప్రెస్ యాజ మాన్యాలు వారి ద్వారా పొలిటికల్ పార్టీలకు సంబంధించిన పోస్టర్ నుంచి పాంప్లెట్ వరకు ప్రింటింగ్ చేసే ప్రతీ దానిపై ప్రెస్‌పేరు, సెల్‌ఫోన్ వివరాలను తప్పక అచ్చువేయాలని, ఆ దిశగా స్పష్టమైన ఆదేశాలను ప్రింటింగ్ ప్రెస్‌లకు అందచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, మంచినీరు, టాయిలెట్, షామియాన, వికలాంగులకొరకు ర్యాంపులు, వీల్‌చైర్ మొదలగు మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులపై వాల్‌రైటింగ్, పోస్టర్లు, హోర్డింగ్‌లు, బ్యానర్లు తదితరాలన్ని 24గంటలలోపు అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్నవాటిని 48గంటల్లో, ప్రైవేటులో ఉన్నవాటిని 72గంటలోపు తొలగించా లని ఆయన తెలిపారు. వెబ్‌సైట్‌లో రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించా లన్నారు. ప్రభుత్వ వాహనాలు రాజకీయ అవసరాలకు వాడరాదన్నారు. సమావేశంలో టీడీపీ నుంచి



శంకర్, కాంగ్రెస్ నుంచి క్రాంతి, బీఎస్పీ నుంచి అరుణ్‌కుమార్, బీజేపీ నుంచి రాజశేఖర్, సీపీఐ సోమయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందర్, ఎన్నికల విభాగం తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కళాశాలకు ప్రగతి వెలుగులు

**-నూతన భవన నిర్మాణంలో రెండు విధాలుగా సౌకర్యాలు**

**-మరుగుదొడ్లు వంటషెడ్లు, డైనింగ్‌హాల్ ఏర్పాటు కావాలి**

**-ఐటిడీఏ ఇంజనీరింగ్ అధికారుల చొరవే ముఖ్యం**

**-సర్పంచ్ కృషి కాంట్రాక్టర్‌ల పట్టుదలలో పనులు**

మేడారం, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** గిరిజన కళాశాలకు ప్రగతి వెలుగులు సంతరించుకుంటున్నాయి. విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యంగా కలిగిస్తున్నారు. పల్లెభవనం లేకపోవడంతో 10 సంవత్సరాల కాలంగా బాలికల చదువులు వసతికి ఎన్నో ఇబ్బందులు పడ్డారు. వాటిని అదిగమించి చదువుల్లో రాణించారు. క్రీడలు చదువులు ప్రతిభ పరీక్షల్లో ఎంతో ప్రతిభను చాటారు. మారుమూల గ్రామాల నుండి వస్తున్న పేద విద్యా ర్థులు అయినప్పటికి ప్రతిభకు పదును పెట్టారు. లెక్చరర్లు భోధించే మెరుగైన విద్యా భోదనను అవగాహనతో ముం దడుగు వేయడం ఎంతో కష్టమైనా చదువుల్లో మాత్రం ముందుండేది. కళాశాల ప్రిన్సిపల్ పొదెం కృష్ణప్రసాద్ ఈ కళాశాల బాగుపడేందుకు ఎంతో కృషి చేశారు. పలు దఫాలుగా సమస్యలను అప్పటి డీఈ దృష్టికి తీసుకెళ్ళారు. ఐదు సంవత్సరాల అనంతరం ప్రస్తుతం పనిచేస్తున్న డీడీ పోచం, ఏటిడిఏ దేశీరాములు ప్రగతి చర్యలు చేపట్టారు. కళాశాలకు కొత్తభవనం నిర్మాణం పనులు ముమ్మరంగా సాగేందుకు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ ఎంతో పట్టుదలతో భవనం పనులు పూర్తి





అయ్యేందుకు కృషి చేశారు. అంతేకాకుండా స్థానిక వ్యక్తులే పనులను చేపట్టి దగ్గరుండి అనతికాలంలోనే పనులు పూర్తి అయ్యేందుకు చొరవ తీసుకున్నారు. అదే బయటి వ్యక్తులైతే భవనం పూర్తి ఇప్పట్లో కాకపోయేదని పలువురు అంటున్నారు. స్థానిక వ్యక్తులు అయినందున బాలికల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని భవన నిర్మాణం పనులు అందుబాటులోకి వచ్చాయి.

## ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఫ్లెక్సీలు, బ్యానర్ల తొలగింపు

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణలో అసెంబ్లీకి ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమలులోకి రాగా మంగళవారం చందుర్తి మండలంలో అన్ని గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీకి చెందిన ఫ్లెక్సీలను గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో గల తెలంగాణ తల్లి విగ్రహంతోపాటు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాల తలలకు గ్రామ పంచాయతీ సిబ్బంది మాస్కులు వేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రాలను తొలగించారు.

## ఎన్నికల ఏర్పాట్లను సమర్ధవంతంగా నిర్వహించాలి

మరిపెడ, అక్టోబర్10, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** ఎన్నికల సమయంలో విదులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పూర్తిస్థాయిలో వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పి చంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలో పోలీస్ సిబ్బందికి కావాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ శశాంకతో కలసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మరిపెడ మండలకేంద్రంలోని తెలంగాణ బాలుర వెల్ఫేర్ పాఠశాల, జూనియర్ కళాశాల క్యాంపుకు అనువుగా ఉందన్నారు. సిఏపిఎఫ్ సిబ్బంది ఉండడానికి ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా వేరే భవనానికి తరలించే విధంగా ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేక కాంపౌండ్ ఏర్పాటు చేయాలని, అవసరమైన కరెంట్, టయిలెట్స్, మిషన్ భగీరథ నీటి సరఫరా తదితర సౌకర్యాలు ఉండేవిదంగా వసతిని ఏర్పాటు చేసి నెలాఖరులోగా ఇవ్వాలని అధికారులను ఆదేశశించారకు. వారి వెంట తొర్రూరు ఆర్డివో నర్సింహరావు, తహశీల్దారు సైదులు, ఎంపిడివో దన్‌సింగ్, మున్సిపల్ కమీషనర్ రాజు, కళాశాల ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వరబాబు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘించొద్దు

మహబూబాబాద్, అక్టోబర్10, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా సహకరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఎన్నికలకోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి ప్రకారం వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో నిబందరలకు విరుద్ధంగా చేపట్టకూడని కార్యక్రమాలతో పాటు వ్యవహరించాల్సిన తీరుపై తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా ప్రత్యేక బృందం ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తుందని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈసందర్భంగా పలు రాజకీయ పార్టీ నాయకులు సందేహాలను వ్యక్తం చేయగా కలెక్టర్ వాటిని నివృత్తి చేశారు. అలాగే సి-విజిల్ యాప్‌ను వినియోగించుకోవాలని అన్ని రాజకీయపార్టీల వారు తమ పార్టీల బూత్‌లెవల్ ఎజెంట్‌లను నియమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, రెవెన్యూ అధికారి నర్సింహరావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌తో కదిలిన యంత్రాంగం

### పరకాలలో ఫ్లెక్సీ జెండాలపై కొరడా

పరకాల, ప్రభాతవార్త

కేంద్ర ఎన్నికల సంఘం విధించిన ఎన్నికల కోడ్‌ను అమలు పరచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సోమవారం ప్రతికా ముఖంగా ఎన్నికల పాటించేందుకు కసరత్తులు మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే మంగళవారం పరకాల మున్సిపాలిటీ పరిధిలో బస్టాండ్ చౌరస్తా దగ్గర ఏర్పాటు చేసిన అధికార పార్టీ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిల భారీ కటౌట్‌తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డిలకు చెందిన భారీ కటౌట్లను స్తానిక మున్సిపాలిటీ సిబ్బంది తొలగించారు. దీంతో పట్టణంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు అయ్యిందని అందరు చర్చించుకున్నారు.

## వాగేశ్వరీలో అంతర్జాతీయ మానసిక ఆరోగ్యదినోత్సవం

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మండల పరిధిలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ మానసికా ఆరోగ్యదినోత్సవాన్ని అక్టోబర్ 10 న చల్మెడ ఆనందరావు హాస్పిటల్ వైద్యబృందంతో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించినట్లుగా కళాశాల ప్రధాన కార్యదర్శి గంద్ర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగాంగ కమ్యూనిటీ మెడిసిన్ విభాగాదిపతి డా. రాజమౌళి, సైక్రియాట్రి విభాగాదిపతి డా. పవన్ కుమార్ గార్లు మాట్లాడుతూ శరీర ఆరోగ్యం వలనే, మానసిక ఆరోగ్యంను కాపాడుకొవడం ప్రతి పౌరుని భాద్యత అని తెలియజేశారు. అంతేకాకుండా వివిద కార్యక్రమాల ద్వారా మానసిక ఆరోగ్యం కాపాడుకొనుటకు విద్యార్థులు తీసుకోవాల్సి న జాగ్రత్తలు అలవాట్లను నేర్పించటంజరిగింది. అనంతరం కళాశాల ప్రధానకార్యదర్శి గంద్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆరోగ్య సూచనలు పాటిస్తూ, సమాజానికి అవగాహన కల్పించే వారిగా ఎదగాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎమ్ . శ్రీనివాసర్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మానసిక స్థైర్యం కలిగి, ప్రతి విషయంలో పూర్తి జాగ్రత్త, మంచి ఆలోచనలు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డా. గంద్ర శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి డా. డి. శ్రీనివాస్ రెడ్డి, సి. హెచ్ ప్రకాష్ రెడ్డి, వినోద్‌కుమార్, ప్రిన్సిపాల్ యం శ్రీనివాస్‌రెడ్డి, డా. జి శ్రవన్ కుమార్ తదితరులుపాల్గోన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటి ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సంఘం అధ్యక్షులు మొగిలిచర్ల రాంబాబు, ఉపాధ్యక్షులు మొగిలిచర్ల మొగిళి, ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల ప్రశాంత్, కోశాధికారి మొగిలిచర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు, సభ్యులు మొగిలిచర్ల రాజేందర్, మొగిలిచర్ల రాకేష్, మొగిలిచర్ల అశోక్, అనిల్, గౌరవ అధ్యక్షులుగా మొగిలిచర్ల కుమారస్వామి, మొగిలిచర్ల వీరస్వామిలను, సలహాదారులుగా మొగిలిచర్ల వీరస్వామి, మొగిలిచర్ల సాంబయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ తనను అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు గాను సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తను సంఘంనకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా కృషి చేసి సంఘం అభివృద్ధికి తోడ్పడుతానని ఈ సందర్భంగా రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిన్నాన్న, శరత్‌రెడ్డి తండ్రి నరసింహారెడ్డి అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అలాగే జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేట్‌కు చెందిన ధ్యాగాల ధర్మరాజు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంట 10వ వార్డు నాయకులు, తదితరులున్నారు.

## న్యూ విజన్ పాస్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

జమ్మికుంట, ప్రభాత వార్త:

న్యూ విజన్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పిట్టలవాడ లోని జెరూసాలెం ఫైర్ చర్చ్ దగ్గర ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పాస్టర్ వరికిల్ల ప్రసాద్, ఉపాధ్యక్షులుగా పాస్టర్ ఎం. జ్యోతి బాబు, కార్యదర్శిగా పాస్టర్ డి. జాన్ ప్రసాద్, ఉప కార్యదర్శిగా పాస్టర్ కె. సిమోన్ బాబు, ట్రేజరర్ గా పాస్టర్ పి. పీటర్, జాయింట్ ట్రెజరర్ గా బ్రదర్ ఎన్ మార్కులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎమ్మెల్యే సతీమణి రాధిక పట్టణంలో ప్రచారం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 21వ వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే సతీమణి రాధిక వెంట స్థానిక కౌన్సిలర్ అల్లే గంగ సాగర్, మహిళ కౌన్సిలర్లు, బిఆర్ఎస్‌పార్టీ శ్రేణులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజారాంపెల్లిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపెల్లిలోని స్థానిక ఎస్ఆర్ గార్డెన్స్‌లో నియోజకవర్గ స్థాయి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులతో మంగళవారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం తీసుకోవాల్సి న చర్యలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేంధర్‌రెడ్డి, ధర్మారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, బుగ్గారం మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యాక్షులు నర్సాగౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ఎంపిటిసిలు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడులో చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసిన పోలీసులు

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసినందున రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం విధితమే. సోమవారం రాత్రి కరీంనగర్ సీపీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు హుజురాబాద్ ఏసీపి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో గల ఎల్లమ్మగుడి వద్ద చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఎలాంటి నగదు, మద్యం బాటిళ్లు దొరకలేదని ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సాగేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కిషోర్, ఎస్ఐ రాజ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

చిట్యాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన ముసాపురి రమేష్ కాలిన గాయాలతో చికిత్స పొందుతూ సోమవారం ఎంజిఎంలో మృతి చెందాడు. మండలకేంద్రానికి రమేష్ ఈనెల 4న ఇంటిపై భాగంలో ఉన్న 33/11విద్యుత్ వైర్లను సరిచేస్తుండగా వైర్లు మీద పడడంతో విద్యుత్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక సివిల్ అసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజిఎంకు తరలించారు. చికిత్స పొందుతూ రమేష్ మృతి చెందాడని, మృతుడి భార్య రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## మహిళకు పెద్దన్న సిఎం కెసిఆర్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మహిళలకు పెద్దన్న సిఎం కెసిఆర్ అని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 13వ వార్డుకు చెందిన 20 మంది ఆడబిడ్డలు డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరైన సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలి పారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లా డుతూ ఆడబిడ్డల సంతోషమే ధ్యేయంగా ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతు న్నాయని అన్నారు. మహిళల కోసం బిడి, ఒంటరి మహిళ పెన్షన్లు, షీటీమ్స్, కెసిఆర్ కిట్, ఆరోగ్య లక్ష్మి, ఆరోగ్య మహిళ, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, గృహలక్ష్మి, ఇలా అనేక కార్యక్రమాలు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడబిడ్డల కోసం చేపట్టడం జరిగిందన్నారు. ఇండ్లు రానీ నిరుపేదలు అధైర్య పడవద్దని ఇంకా 800 ఇండ్ల పంపిణీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సూఫీ, శరత్‌రావు, వంశీబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి జన గర్జన సభకు తరలిన నాయకులు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ ముఖ్య నేత, దేశ హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదిలాబాద్ జిల్లా పర్యటన భాగంగా కుమ్రం భీం జిల్లా నుండి నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మంగళవారం ఉదయం ర్యాలీగా బస్సుల్లో బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్ షా పర్యటనలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాయకులు, కార్యకర్తల్లో జోష్ ఏర్పడిందన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ కు రూ. 25వేలు అందించిన వైద్యులు శ్రీనివాస్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ స్వర్ణోత్సవాల సందర్భంగా జమ్మికుంట పట్టణానికి చెందిన నేత్రవైద్య నిపుణులు, జమ్మికుంట ఆవాస విద్యాలయం సమితి అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి స్వచ్ఛందంగా రూ. 25వేలు అందజేశారు. 1973లో స్థాపించబడి గత 50 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్ది ఈనెల 18న ఈ శిశు మందిర్ స్వర్ణోత్సవ కార్యక్రమం జరుపుకోబోతున్నదని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా నాకు ఈ విద్యాలయంతో అనుబంధము ఉన్నదని అన్నారు. అంతేకాకుండా నేను గత 10 సంవత్సరాలుగా ఈ పాఠశాల ప్రబంధకారిణి కార్యదర్శిగా సేవలు అందించే అదృష్టం నాకు కలిగిందన్నారు. లాభాపేక్ష లేని సంస్కార కేంద్రాలైన శిశుమందిరాలు దిగ్విజయంగా నడవడానికి గల ముఖ్య కారణం సమాజ సహాయ సహకారాలేనని అన్నారు. ఇక ముందు కూడా



పోషకులు, హితైశులు, దాతలు మన శివుమందిరాలను ఆదరించి పోషిస్తారని ఆశిస్తున్నారని తెలిపారు.

# గ్రామీణ వైద్యులకు శిక్షణ తరగతులు ప్రారంభించేలా చూడాలి

**-కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టో చైర్మన్ శ్రీధర్‌బాబుకు వినతి పత్రం**

**మల్హర్‌రావు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

పదేళ్ల క్రితం నిలిచిపోయిన ఆర్ఎంపి, పిఎంపి పారా మెడికల్ శిక్షణ తరగతులను పున: ప్రారంభించేలా చూడాలని, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టోలో చేర్చాలని మంగళవారం తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి వేల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, మండల నాయకులు బండి సుధాకర్, వొన్న తిరుపతి రావు, చొప్పరి రాజయ్యల ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్శ్రీంపి, పిఎంపిల సేవలను ప్రథమంగా మాజీ ముఖ్యమంత్రి, సవర్గ్గీయ, దివంగత నేత వైఎస్సార్ గుర్తించి పారా మెడికల్ శిక్షణ తరగతులు ప్రారంభించినట్లుగా తెలిపారు. దురదృష్ట వశాత్తు వైఎస్ఆర్ ప్రమాదంలో మరణించిన తరువాత శిక్షణ తరగతులు నిలిచిపోయాయన్నారు. 2014సంవత్సరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో భాంగా సిఎం కేసిఆర్‌కు పారా మెడికల్ శిక్షణ తరగతులు పున:ప్రారంభించాలని, శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్ అందజేయాలని ఎన్నిసార్లు విన్న



వించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టో పారా మెడికల్ శిక్షణ కార్యక్రమాన్ని చేర్చి ఆర్ఎంపీలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించినట్లుగా చెప్పారు.

# రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను తొలగించాలి

**-మహాముత్తారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

**మహాముత్తారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం, తెలంగాణ రాష్ట్ర శాసనసభకు ఎన్నికల నోటీఫికేషన్ విడుదల అయిన వెంటనే ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినందున ప్రభుత్వ, ప్రభుత్వేతర భవనాలపై ఎలాంటి రాజకీయపరమైన రాతలు కానీ పోస్టర్‌లు కానీ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినందున మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు తమ భవనాల గోడల పైన ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రకటనలు కానీ అడ్వర్టైజ్‌మెంట్లు కానీ లేకుండా పూర్తిగా తొలగించవలసినదిగా కొరారు. అలాగే అందరు పంచాయతీ కార్యదర్శులు ప్రతి గ్రామంలో ప్రభుత్వ ప్రభుత్వేతర భవనాలపై గానీ ఎలాంటి రాజకీయ ప్రకటనలు కానీ అడ్వర్టైజ్‌మెంట్‌లు లేకుండా చూడాలని తెలిపారు. పార్టీల జండాలు కూడా తొలంగించాలన్నారు. ఎప్పటికప్పుడు రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి వచ్చే సమాచారం గ్రూప్‌లో మెజేజ్ చేయడం జరుగుతుందని అన్నారు. కావున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు ఏర్పాటు చేసినచో వివిధ యాప్‌లలో దరఖాస్తు చేసుకున్నచో అనుమతి పొందిన తర్వాత ఏర్పాటు చేయాలన్నారు. మండల పరిధిలో జిల్లా కలెక్టర్ నియమించిన ఫ్లైయింగ్ స్క్వాడ్, సర్వలైన్స్ టీంలు ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనల మేరకు తమ విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చాలని కోరారు. మండల పరిధిలోని సమస్త ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని, ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఎంపిడిఓ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.

## మల్హర్‌లో సునీల్‌రెడ్డి విస్తృత పర్యటన



**-బాధిత కుటుంబాలకు ఓదార్పు**

**మల్హర్‌రావు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

మండలంలో బిజేపి పార్టీ రాష్ట్ర నాయకులు, మంథని నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి సోమవారం సాయంత్రం మండలంలో విస్తృతంగా పర్యటించి బాధిత కుటుంబాలకు ఓదార్చారు. ఎడ్లపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన జర్నలిస్టు, ఆయుర్వేద వైద్యులు అర్రం కిషన్ రాజు కుటుంబాన్ని అలాగే తాడిచర్ల గ్రామానికి చెందిన వార్డు సభ్యులు బండి స్వామి తల్లి అంకమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం మల్లారం, చిన్నతూండ్ల గ్రామంలో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో వారివెంట అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, బిజేపి మండల పార్టీ అధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులు రాగం సతీష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంగాధరి సమ్మయ్య, కార్యదర్శి ఊట్నూరి శ్రావణ్, శక్తి కేంద్ర ఇంచార్జ్ లింగన్నపేట అశోక్, మల్లారం బూత్ అధ్యక్షులు వేముల సంపత్, అంగజాల సంజీవ్, తోకల గణేష్, పులిగంటి స్వామి, రాజు, మల్లెవేణి రమేష్, సంతోష్, శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిసీ విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలి

**-జాతీయ బిసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి**

**మల్హర్‌రావు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



ఈనెల 15న హైదరాబాద్‌లోని కాచిగూడలో జరిగే బీసీ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో బీసీ కులగణన, మహిళా రిజర్వేషన్‌తో చట్టసభలో 63% సీట్లు కేటాయించాలని రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిజేపి, బిఆర్ఎస్ ఇతర పార్టీలు కూడా బీసీ డిమాండ్లకు పూర్తి మద్ధతు ప్రకటించాలన్నారు. అనే నినాదంతో చైతన్యం అయి బీసీని ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. ఈవిస్తృత సమావేశాన్ని జిల్లా బీసీ సంఘాల నాయకులందరూ హజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవంతో నెరవేరిన సర్పంచ్ కళ

**-హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు**

**చిట్యాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని కూలాపూర్ గ్రామపంచాయతీ నిర్మాణం కోసన సర్పంచ్ చింతల శ్వేత-సుమన్ పట్టు వీడరి విక్రమార్కుడిలా పనిచేసి నిర్మాణాన్ని పూర్తి చేశారు. మండలానికి 12గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు అయినట్లు అధికారులు తెలిపారు. ఈనేపథ్యంలో నూతనంగా ఏర్పడ్డ కైలాపూర్ గ్రామ పంచాయతీరి పంచాయతీ భవనం మంజూరయ్యింది. అన్ని హంగులతో కూడిన భవన నిర్మాణం చూపరులను ఆకట్టుకుంది.అయితే ఎన్నికల కోడ్‌కు ముందు పంచాయతీ భవనం ప్రారంభం కావడంతో సర్పంచ్ చింతల శ్వేతా సుమన్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈమేరకు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చేతుల మీదుగా ఈనెల 7న లాంఛనంగా ప్రారంభం కావడం విశేషం. గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పూర్తయి ప్రారంభం కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా సర్పంచ్ చింతల శ్వేతా సుమన్ తమ కళ నెరేవిరనట్లు 'ప్రభాతవార్త'తో తెలిపారు. గ్రామ పంచాయతీ భవనం సమీపంలో తన సొంత ఖర్చులతో దేవాలయాన్ని సైతం ప్రారంభించినట్లు తెలిపారు.

## బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు..

**-74బీర్లు, 8ఫుల్ బాటిళ్లు, 24క్వార్టర్ల పట్టివేత**

**-పట్టుకున్న మద్యం విలువ రూ.18వేలు**

**చిట్యాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై పోలీసులు మంగళవారం ముకుమ్మడిగా దాడులు చేశారు. దాడుల సందర్భంగా రూ.18వేల విలువ మద్యం పట్టుకున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. మండలకేంద్రంలో శీలపాక వినయ్ వద్ద 24బీర్లు, మూడు ఫుల్ బాటిళ్లు, ఆరు క్వార్టర్ సీసాలను పట్టుకున్నట్లు చెప్పారు. జడల్‌పేట గ్రామానికి చెందిన సిట్టింగ్ షాప్ యాజమానులు ముదురు కోళ్ల సతీష్ వద్ద 13బీర్లు, రాతూర్ జితేందర్ సింగ్ వద్ద 15 బీర్లు, తిరుమలాపురం గ్రామానికి చెందిన గోపగాని సదానందం వద్ద 12బీర్లు, ఒర ఫుల్ బాటిల్, నాలుగు క్వార్టర్‌లు పట్టుకున్నట్లు ఎస్ఐ చెప్పారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున సిట్టింగ్ షాపులపై దాడులు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ చెప్పారు. పట్టుకున్న మద్యాన్ని స్థాఈనం చేసుకొని ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో పోలీస్ ఏఎస్ఐ మధుసూదన్, సిబ్బంది ఎండి గౌస్, ఏ.రవి, లాల్‌సింగ్, అస్లాం, సిద్ధు, లింగన్న తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ పార్టీకి నాయిని శ్రీనివాస్ రాజీనామా..

**కాటారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. పార్టీలో సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో పాటు ప్రభుత్వ పథకాలలో అనర్హులకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. దీంతో ప్రజల నుండి అనేక విమర్శలు వస్తున్నట్లు వారు తెలిపారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే రాజకీయ కార్యచరణ ప్రకటిస్తానని వెల్లడించారు.

## నాయిబ్రాహ్మణ డివిజన్ కమిటీ ఏర్పాటు

**-కాటారం డివిజన్ అధ్యక్షునిగా కొయ్యల రాజయ్య**



**కాటారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

రాష్ట్రా ఆనయిబ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షుడు విజయగిరి సమ్మయ్య, భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మందపల్లి శ్రీధర్ అధ్యక్షతన కాటారం ఐదు మండలాల ఆధ్వర్యంలో నూతనంగా డివిజన్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. కార్యక్రమంలో భాగంగా కాటారం డివిజన్ అధ్యక్షునిగా కొయ్యల రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా చేరాలా రవీందర్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా మంథని రాజేందర్, ఉపాధ్యక్షునిగా దామరకుంట శ్రీకాంత్, కోశాధికారిగా విజ్జగిరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు, ఐదు మండలాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## పోస్టల్ పథకాలపై అవగాహన ర్యాలీ

**కాటారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో మంగళవారం పోస్టల్ పథకాలపై పోస్టల్ వారోత్సవాలలో భాగంగా కాటారంలో ర్యాలీ నిర్వహించారు. మంథని సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ అజారుద్దీన్ సయ్యద్ పాల్గొన్నారు. వివిధ పథకాలను గురించి తెలియజేస్తూ, డిఏఆర్‌పిఏఎన్ 2.0లో భాగంగా ప్రతి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో 5జీ సర్వీస్ కలిగినా డివైస్‌లను అందించారు. వాటి ద్వారా ప్రజలకి వేగంగా సేవలను అందించవచ్చున్నారు. ప్రతి గ్రామంలో సిబ్బంది శిభిరాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. కావున మంథని, కాటారం, మహదేవపూర్ మండలాల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఎంఓఐ రాజు, ఎస్‌పిఎం రంజిత్, స్థానిక పోస్టాఫీస్ సిబ్బంది కుడుదుల కిష్టయ్య, తుల్సె గారి మల్లయ్య, రవి, గోపాల్ నాయక్, మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# మా భూమిని మాకు ఇప్పించండి..



**-గతంలో భూమి తనకు ఇవ్వాలని అడిగిన స్థానిక నేత -దక్కక పోగా పక్కగ్రామ సర్పంచ్‌తో కలిసి పన్నాగం -కొనసాగిస్తు అక్రమ బిల్డింగ్ నిర్మాణం -న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామన్న బాధితులు**

**పర్వతగిరి, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

పర్వతగిరి మండలం అన్నారం గ్రామ శివారు చెరువు మత్తడి క్రింద సర్వే నెంబర్ 109/ఏ2లో గల ఒక్క ఎకరం భూమిని అన్నారం షరీఫ్ గ్రామ ముదిరాజ్ కులానికి చెందిన రంపే పుల్లయ్యకు పట్టా నెంబర్ 133 ద్వారా 1995లో పట్టా దార్ పాసుపుస్తకం ఇవ్వడం జరిగింది. అప్పటి నుండి ఆ భూమిని తన ముగ్గురు కుమారులు రంపే యాక నర్సయ్య, కొమ్మాలు, సోములతో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవన బృతి పొందుతున్నారు.గత కొద్ది సంవత్సరాల క్రితం పట్టాదారు రంపే పల్లయ్య మరణించగా,కొడుకు సోములు తన వాటా భూమిని వారసత్వంగా 109ఏ/2గా 13 గుంటలు పట్టా నెంబర్ 465తో పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయడం జరిగింది. ఈ సమయంలోనే పెద్ద తండా,అన్నారం షరీఫ్‌కు చెందిన అధికార పార్టీ నాయకుల కన్ను ఆ భూమి మీద పడి అమ్మమని పట్టదారున్నీ అడగగా అమ్మనని చెప్పడం జరిగింది.ఎలాగైనా భూమి దక్కించుకోవలనుకున్న సదరు నాయకులు వాళ్ళ అధికారాన్ని అడ్డుపెట్టుకుని మండల స్థాయి రెవెన్యూ అధికారులను మేనేజ్ చేసి దరణిలో నమోదు కాకుండా,కొత్త పట్టాదారు పాసుపుస్తకం రాకుండా చేసి, పట్టాదారులను బెదిరిస్తున్నారని,ఆ భూమిలో పెద్ద తండా, అన్నారం షరీఫ్‌కు చెందిన నాయలకులకు కొంత భూమి ఇస్తే భూమి పట్టా చేయిస్తామని లేకుంటే పట్టాకానివ్వమని బెదిరింపులకు గురి చేస్తున్నారని బాధితులు వాపోయారు.బాధితులు న్యాయం కోసం హైకోర్టుకు వెళ్లగా నాలుగు వారాలలో వారి భూమిని వారికి చూపించి హద్దులు వేయాలని ఆర్డర్ ఇవ్వగా అప్పటి తహసీల్దార్,అధికార పార్టీ నాయకులు కొమ్ము కాస్తూ కాలయాపన చేసి ఆ భూమి బాధితులది కాదని వెల్లగొట్టడం జరిగింది.బాధితులు, అధికారులకు అక్రమంగా తమ భూమిని ఆక్రమించి బిల్డింగ్ నిర్మిస్తున్నారని భూ బాధితులు మంగళవారం ధర్నాకు దిగారు.తమ భూములు తమకే ఇప్పించాలని లమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




## ఆర్ట్స్ కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా సరళాదేవి



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 10 ప్రభాతవార్త :** హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సహాయక రిజిస్ట్రార్‌గా జి.సరళాదేవి అధికార బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సూపరింటెండెంట్ పద్మావతి, బోధన బోధనేతర సిబ్బంది సరళాదేవిని అభినందించారు. ఈసందర్భంగా సరళాదేవి మాట్లాడుతూ అందరి సహకారంతో కళాశాల విద్యార్థులకు కళాశాల అభివృద్ధికి నిరంతరం సేవలు అందించడానికి కృషి చేస్తానన్నారు.

## వెంటనే పంట నష్ట పరిహారం చెల్లించాలి



**పర్వతగిరి, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం పంట నష్ట పరిహారం ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు నష్ట పరిహారం ఇవ్వడం లేదని శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు.పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.మండలంలో అనేక గ్రామాల్లో భారీ ఎత్తున మొక్కజొన్న గాని, పత్తి గాని రైతన్నలు పెద్ద ఎత్తున నష్టపోయారని శ్రీనివాస్ నాయక్ అన్నారు.తక్షణమే నష్ట పరిహారం చెక్కులు వ్యవసాయ శాఖ అధికారులు రైతుల దగ్గరికి వెళ్లి వారికి పరిహారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కిషన్ మండల ఉపాధ్యక్షులు సురేందర్ రావు, కిసాన్ ప్రధాన కార్యదర్శి రమేష్, సీనియర్ నాయకులు కంటేం సుధాకర్, కందికట్ల అశోక్, మంగ నాయక్, యాకోబ్, బోట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు

**-పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి**



**రాయపర్తి, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని కోలన్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ వార్డ్ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు జాజుల అశోక్, కూడబోయిన కుమారస్వామి, ఎల్లయ్య, మట్టపల్లి ఎల్లయ్య, జక్కుల సారంగం, సీనియర్ నాయకులు కొడబోయిన వెంకన్న, గజ్జ వెంకన్న, సముద్రాల వెంకట రాము, చిట్యాల వెంకటేశ్వర్లు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆమె పార్టీకి సాధారంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్, కాంగ్రెస్ నాయకులు కృష్ణమాచార్య తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు నిర్వాహకులకు కౌన్సిలింగ్

**రాయపర్తి, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బెల్టు షాపుల నిర్వాహకులకు మంగళవారం ఎస్ఐ దేశిని విజయ్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించి స్థానిక మండల తహాశీల్దార్ శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన కారణంగా తగు సూచనలు చేశారు.



## ఎమ్మెల్యే అరూరికి మద్దతుగా కుల సంఘాల ఏకగ్రీవ తీర్మానాలు



**పర్వతగిరి, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

పర్వతగిరి మండల మున్నూరు కాపు సంఘం ఎమ్మెల్యే అరురికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు,వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ని హన్మకొండ ప్రశాంత్ నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.మూడోసారి కూడా మా ఎమ్మెల్యేని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అరూరి మరేష్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి నేటి వరకు రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి,ప్రజా సంక్షేమ పథకాలే ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమని అన్నారు.పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు డాక్టర్ ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి బైరు రాజు, ఉపాధ్యక్షులు బుక్క కుమారస్వామి, కోశాధికారి బక్కి రాజు, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, గొల్లం రవి, బక్కీ సంజీవ, బక్కీ శ్రీనివాస్, పిట్టల రంజిత్, బక్కి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## చల్లా ధర్మారెడ్డిని ఓడించకుంటే రాజకీయ సన్యాసం

**మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

**పరకాల,ప్రభాతవార్త**



పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఓడించకుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి శపథం చేశారు.మంగళవారం పట్టణ బిజెపి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశానికి మార్త బిక్షపతి అధ్యక్షతన వహించారు.ఈ స oదర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు భగభగ మండే సూర్యులని అభివర్ణించారు.పరకాల మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి 2013లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు శిలాఫలకం వేస్తే నిర్మించేందుకు పదిసంవత్సరాల కాలం పడుతుందా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ మేకల రాజువీరు,పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్,ఉపాధ్యక్షులు నాగేలి రంజిత్,పాలకుర్తి తిరుపతి,పట్టణ కోశాధికారి మంతెన సంతోష్,సోషల్‌మీడియాంచారీ బొచ్చు వరప్రసాద్,సీనియర్ నాయకులు పిట్ట వీరస్వామి,దుబాసి వెంకటస్వామి,ఉపసర్పంచ్ దండు సురేష్,బూత్ అధ్యక్షులు బీరం రాజిరెడ్డి,కృపెందర్‌రెడ్డి,దార్న నారాయణదాసు,కానుగుల గోపినాథ్,కోడేపాక ఐలయ్య పాల్గొన్నారు.

## గ్రోత్‌హబ్ జాబితాలో వరంగల్‌కు అవకాశం ఇవ్వాలి



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 10 ప్రభాతవార్త :** నీతి ఆయోగ్ రూపొందిస్తున్న గ్రోత్ హబ్ నగరాల జాబితాలో వరంగల్ నగరాన్ని ఎంపిక చేయాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్.సుబ్రహ్మణ్యంకు లేఖ ద్వారా విజ్ఞప్తిచేశారు. ఇటీవల నీతి ఆయోగ్ దేశం 2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగటానికి తీసుకుంటున్న నిర్ణయాలలో భాగంగా దేశవ్యాప్తంగా 20నగరాలను గ్రోత్‌హబ్‌లుగా ఎంపిక చేయాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా ఇప్పటికే వారణాసి సూరత్, ముంబై విశాఖ నగరాలను ఎంపిక చేశారు కాబట్టి భవిష్యత్‌లో ఎంపిక చేసే 16నగరాలలో తెలంగాణ రాష్ట్రం నుంచి హైదరాబాద్ లేదా వరంగల్‌ను ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లేదా వరంగల్ రెండు చారిత్రక నేపథ్యం కలిగిన నగరాలు అని, అలాగే గ్రోత్‌హబ్‌కి ఎంపిక కాబడే అర్హతలు ఉన్న నగరాలే కాబట్టి ఈ రెండు నగరాలలో ఏదైనా ఒక నగరాన్ని ఎంపిక చేయాలని విజ్ఞప్తిచేశారు. ఆంధ్రప్రదేశ్‌నుంచి విశాఖపట్నం ఎంపికచేశారని, తెలంగాణ రాష్ట్రం నుంచి గ్రోత్‌హబ్ నగరాలను ఎంపిక చేయాలని నీతి ఆయోగ్ సీఈవోకు విజ్ఞప్తి చేశారు.

## ఉచిత మెగా గుండె వైద్య శిబిరంను ప్రారంభించిన జువ్వాడి

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

పట్టణంలోని సాయిశ్రీనివాస హాస్పిటల్ 24వ వార్షికోత్సవం సందర్భంగా డా.బెజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా గుండె వైద్య శిబిరంను కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మంగళవారం ప్రారంభించారు. ఇట్టి వైద్య శిబిరంలో డా.సాయిరవి శంకర్ ప్రజలకు గుండె సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు.

# చిన్న గురిజాల గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ఏఐసీసీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు చిన్న గురిజాల గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన 6 గ్యారంటీ కార్డుతో నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో చిన్న గురిజాల గ్రామ పార్టీ అధ్యక్షులు కమలాకర్ నేతృత్వంలో గడప గడపకు తిరుగుతూ పథకాలను ప్రజలకు వివరించిన,అనంతరం బానోతు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ యూపిఏ చైర్ పర్సనల్ సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల 2500, 500రూ.లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఏకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వరి పంటకు రూ.500 బోనస్, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు,ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మరియు 5 లక్షలు,ఉద్యమకారులకు 2500 గజాల ఇళ్ల స్థలం, యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు 5 లక్షలు, విద్యా భరోసా కార్డు,ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, చేయూత పథకం ద్వారా 4 వేలు నెలవారి పింఛన్, 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమాతో పాటు రైతులకు 2 లక్షల రుణమాఫీ,నిరుద్యోగులకు ప్రతినెల 4 వేలు నిరుద్యోగ భృతి,పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే తప్పక అమలు చేస్తామని గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు కత్తి కిరణ్ గౌడ్, తప్పేట రమేష్, ముగ్దుంపురం ఎంపిటిసి చికటి ఓదెలు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎంబాడి శశి గణేష్, సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపి నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కముడి అశోక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుర్రం అచ్చయ్య, మాత్రు నాయక్, కుమారస్వామి, సలేందర్ పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు నిష్పక్షపాతంగా అమలు పరచాలి

**-కలెక్టర్ సమావేశంలో కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు**



నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త

వరంగల్ జిల్లాలో ఎన్నికల నిర్వహణ నిబంధనల అమలుపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జిల్లా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.వివిధ శాఖల ఉన్నతాధికారులు ఆహ్వానిత రాజకీయ పార్టీల ప్రతినిధులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని,అన్ని రాజకీయ పార్టీలు ఇందుకు సహకరించాలన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ప్రతినిధిగా హాజరైన నర్సంపేట నియోజకవర్గం తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లా డుతూ అధికారులు చెబుతున్న నిబంధనలను తొలుత వారు తూచా తప్పకుండా అమలు పరచాలని,ఏ రాజకీయ పార్టీకి ప్రయోజనం కలిగేలా అధికారుల ప్రవర్తన ఉండకూడదని గత 2018 ఎన్నికల్లో కొన్ని సంఘటనలను ఉదాహరిస్తూ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యాలు కూడా ఎన్నికల ఇబంధనలోకి వస్తాయి. కాబట్టి ఎన్నికలు అయ్యేంతవరకు క్యాంపు కార్యా లయలలో ఎమ్మెల్యేలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని క్యాంపు కార్యాలయంలో ఉండే ప్రచార సామగ్రిని,ఎన్నికల ఖర్చులు చూపిస్తున్నందున వాటికి అధికారులు సీజ్ చేయకూడదని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా మీ సూచనలను తప్పకుండా పరిశీలనలోకి తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

# నెక్కొండలో జనంతో జనసేన-ప్రజా బాట కార్యక్రమం



నెక్కొండ,అక్టోబర్ 10, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రంలో మంగళవారం జనంతో జనసేన-ప్రజా బాట కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ మెరుగు శివకోటి యాదవ్ శ్రీకారం చుట్టారు.అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గంలో పోటీ చేస్తున్న తరుణంలో ప్రచారంలో భాగంగా నెక్కొండ మండల కేంద్రంలో అధ్యక్షులు ఊడుగుల క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మెరుగు శివకోటి యాదవ్ పాల్గొని ప్రజలకు జనసేన పార్టీ సిద్ధాంతాలను,తమ అధినేత అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో నియోజకవర్గంలో చేసినటువంటి ప్రజాసేవ,పోరాట కార్యక్రమాలను వివరించి,జనసేన పార్టీ సామాన్యుల కోసం పుట్టిందని,సామాన్యులకు అండగా ఉంటుందని,అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఓర్సు రాజేందర్, ఎలబోయిన దేవిడ్ రాజ్, రొద్ద శ్రీకాంత్, బొబ్బ పృథ్వీరాజ్, గద్దల కిరణ్, టేకుల రవి, రణదీప్, అభిషేక్, రవి కిరణ్, అరుణ్ హర్షవర్ధన్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో నగదును సీజ్ పోలీసులు



నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో పోలీసులు తమ విధుల్లో భాగంగా విస్తృత వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు.కాగా మంగళవారం నర్సంపేటకు ఖానాపురం నుంచి వస్తున్న ఓ కారులో లక్ష 15 వేల నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ శీలం రవి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన పత్రాలు లేకపోవడం వలన నగదును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ తనిఖీల్లో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ జెండాలు తొలగింపు



చెన్నారావుపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో ఉన్నటువంటి వివిధ రాజకీయ పార్టీల జెండాలను మంగళవారం తొలగించే పనులు చేపట్టారు.రాష్ట్ర శాసనసభకు ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల కోడ్ను అమలు చేయాల్సి ఉంటుంది.ఇందులో భాగంగా చెన్నారావుపేటలో ఉన్నటువంటి రాజకీయ పార్టీల జెండాలు, బ్యానర్లు, ఫ్లెక్సీలను గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు.ఇదేవిధంగా మండలంలోని అన్ని గ్రామల్లో సిబ్బంది తొలగించే పనులు వేగవంతం చేశారు.

**ఎన్నికల కోడ్ను పక్కాగా అమలు చేయాలి...**

ఎన్నికల కోడ్ను పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీవో భారతి అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.సందర్భంగా ఎంపీడీవో వారికి ఎన్నికలకు సంబంధించిన విధి విధానాలు వివరించారు.ఎన్నికలు పూర్తయినంత వరకు అప్రమత్తంగా ఉండాలని రోజువారి రిపోర్టులు అందివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్ రాజు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

# నల్లబెల్లి మండలంలో పురుషుల కంటే మహిళ ఓట్లు ఎక్కువ

**-మొత్తం జనాభా 37503,ఓటర్ల సంఖ్య 29721**




నల్లబెల్లి, అకోటబర్ 10, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలంలో పురుషుల ఓట్ల కంటే మహిళల ఓట్లే ఎక్కువగా ఉన్నాయి.మొత్తం మండల జనాభా 37503 ఉండగా ఇందులో మొత్తం 18 సంవత్సరాలు పైబడి ఓటు హక్కు ఉన్నవాళ్లు 29721 ఉన్నారు. మహిళా ఓటర్లు 15044, పురుషుల ఓట్ల సంఖ్య 14677గా ఉన్నట్లు సంబంధిత రెవిన్యూ అధికారులు తెలిపారు.పురుషుల ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 367 ఎక్కువగా ఉన్నాయి.మొత్తం మండల జనాభాలో సైతం మహిళల సంఖ్య ఎక్కువే,ఎస్సీ పాపులేషన్ 4088 ఉండగా ఇందులో పురుష ఓటర్లు 2145 మహిళ ఓటర్లు 1943 ఉన్నారు.ఎస్టీ పాపులేషన్ ఓటర్లను చూసుకుంటే 7011 ఉండగా ఇందులో పురుష ఓటర్లు 3620 ఉండగా మహిళ ఓటర్లు 3391 ఉన్నారు.జనరల్ ఓటర్ల,పాపులేషన్(బిసి,ఓసి) చూసుకుంటే 26404 ఉన్నారు.మొత్తానికి నల్లబెల్లి మండల ఓటర్లు 29721 ఉన్నారు.ఈ ఓటర్లలో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండడం విశేషం.ఏది ఏమైనప్పటికీ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధంగా ఈ ఓట్లు ప్రభావితం చేస్తాయో వేచి చూడాల్సిందే.

# సంక్షేమ పథకాలకు చిరునామా బిఆర్ఎస్ ప్రభుత్వం



**-ఎమ్మెల్యే పెద్ది**

నల్లబెల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలను నేరుగా అందించేందుకు నిదర్శనం,చిరునామా బిఆర్ఎస్ ప్రభుత్వమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని బజ్జుతండా గ్రామానికి చెందిన గుండ్లపాడు మాజీ ఎంపీటీసీ జాటోతు సుజాత సంతోష్ దంపతులు కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విధంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఇది గ్రహించిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు.రాబోయేది రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, ఎంపీటీసీ లక్ష్మి సామ్య నాయక్, సర్పంచ్ పద్మా తిరుపతి నాయక్, జీవుల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలి

**రాజకీయ పార్టీలకు సమావేశాలకు ముందస్తు అనుమతి ○సి విజిల్ యాప్ వినియోగంపై విస్తృత అవగాహన కలిగించాలి ○అధికారుల శిక్షణ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**ములుగు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** పకడ్బందీగా అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ లతో కలిసి అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, ఎంసీసీ పకడ్బందీగా అమలు పై సెక్టార్ అధికారులు ఎంసీసీ అధికారులు, ఎంపీడీఓలు, ఫ్లైయింగ్ స్క్వాడ్ స్టాటిక్ వీడియో సర్వేలైన్స్, వీడియో వ్యూయింగ్ అసిస్టెంట్ ఎక్స్‌పెండిచర్, అకౌంటింగ్ టీం అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఎన్నికలలో పాల్గొనేందుకు, సమాన అవకాశాలు కల్పించేందుకు భారత ఎన్నికల కమీషన్ ఎన్నికల పరివర్తన నియామవళిని ప్రవేశపెట్టిందని, దీనిని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు, నియామావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ప్రతి సెక్టార్ అధికారికి, స్క్వాడ్ బృందాలకు, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలకు వారికి కేటాయించిన విధులు, నియమ నిబంధనలు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేశాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయరాదని, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారం చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. రాజకీయ పార్టీలకు, నాయకులు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, సువిధ యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు, ఆలయాలు, మజీదులు, చర్చిలు, ప్రార్ధన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియామావళిని ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో ముందస్తుగా ఆధారాలు సేకరించాలని, వీడియో రికార్డులు చేయాలని వెంటనే రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియామావళి ఉల్లంఘన పై మనకు ప్రజల నుంచి 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సి విజల్ యాప్ ద్వారా ఫిర్యాదులు వస్తాయని వాటికి నిర్దేశిత సమయంలో వెంటనే స్పందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ స్థలాల్లో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేటు స్థలాల్లో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిసీఓ సర్దార్ సింగ్, డిఎస్‌ఓ అరవింద్ రెడ్డి, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, ఎంపీడీఓలు, ఎలక్షన్ సూపరిండెంట్ సంధ్యారాణి, డీటీలు, ఈడీఎం దేవేందర్ ఉన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి

**నిబంధనల మేరకు పక్కాగా అసెంబ్లీ ఎన్నికలు**
**నియోజకవర్గంలో 303 పోలింగ్ కేంద్రాలు**
**తనిఖీ బృందాల ద్వారా కట్టుదిట్టమైన పర్యవేక్షణ**
**ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘన ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెం. 1950 కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం**
**సీ విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలో ఫిర్యాదు చేయవచ్చు జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి**



**ములుగు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** భారత ఎన్నికల కమీషన్ సూచించిన నిబంధనల ప్రకారం ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణుగోపాల్ తో కలసి అసెంబ్లీ ఎన్నికల పై మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. నోటిఫికేషన్ నవంబర్ 3న వస్తుందని, నవంబర్ 10 వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరణ, నవంబర్ 13 వరకు నామినేషన్‌ల స్క్రూటిని, నవంబర్ 15 వరకు నామినేషన్‌ల ఉపసంహరణ గడువు ఉంటుందని, నవంబర్ 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహణ ఉంటుందని అన్నారు. ములుగు నియోజకవర్గంలో 2వ ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 2 లక్షల 20 వేల 886 మంది ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేరు సరిచూసుకోవాలని, జాబితాలో పేరులేని వారు అక్టోబర్ 30 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 303 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశామని, ఓటర్‌కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాడులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమీషన్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియామావళి వర్తిస్తుందని తెలిపారు.

## ఫైర్ స్టేషన్‌ను ప్రారంభించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** ఇటీవల ఏటూర్‌నాగారం గ్రామానికి మంజూరైన ఫైర్ స్టేషన్‌ను స్థానిక క్రాస్ రోడ్డు ఐటిడిఏ ముందు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి ఫైర్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటూర్‌నాగారం ఫైర్ స్టేషన్ మంజూరుకు ములుగు జెడ్పి చైర్ పర్సన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నేను గత కొంత కాలంగా కృషి చేశామని, దాని ఫలితంగానే ఫైర్ స్టేషన్ మంజూరైందని ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంతంటి విజయ నాగరాజు, ములుగు జిల్లా రైతు బంధు సమితి అ ధ్యక్షులు పల్లా బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, కాకుమర్రి ప్రదీప్‌బాబు, ఎంపిటిసీ కుమ్మరి స్వప్న చంద్రబాబు, ఎంపిటీసీ కోట నర్సింహులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూనూరు అశోక్ గౌడ్, శివాలయం చైర్మన్ తాడూరి రఘు, ఎండవల్లి బాబా, కాకులమర్రి భాస్కర్‌రావు, బాస పుల్లయ్య, దన్నపునేని కిరణ్, జాడి భోజారావు, గరే ఆనంద్, మెరుగు వెంకటేశ్వరరావు, కాల రామకృష్ణ,వావిలాల ముత్తయ్య, వేణు, కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్, మందపల్లి చంద్రం, వార్డు మెంబర్ నాగసాగర్, భట్టు రమేష్, శేషు, తదితరులు పాల్గొన్నారు.

## వివాదాస్పద పోస్టులు పెడితే చర్యలు

**గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త** మండలంలోని రాజకీయ నాయకులు, యువకులు, ఆండ్రాయిడ్ యూజర్స్ సోషల్ మీడియాలో ఎలాంటి వివాదాస్పద పోస్టులు పెట్టినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని గూడూరు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్‌మీడియా నిర్వహణ జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వివాదాస్పద పోస్టులు పెట్టవద్దని, రాజకీయ పార్టీలకు అనుకూలంగా, ప్రతికూలంగా పోస్టులు పెట్టవద్దని తెలిపారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా వ్యక్తిగత దూషణలకు పాల్పడినా, తమ పోస్టుల ద్వారా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించినా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.




## నేడు ములుగు నియోజకవర్గం

**బిఆర్ఎస్ సోషల్ మీడియా సమావేశం**
**రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్, తెలంగాణ రాష్ట్రం రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి హాజరు**



**ములుగు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** నేడు ములుగు పట్టణ సమీపంలో గల లీలా గార్డెన్స్‌లో జరుగు నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా సమావేశం జరుగనుందని జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ శీలం మధు మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జీ ఏరువ సతీష్ రెడ్డి హాజరై ఎన్నికల సన్నద్ధం, ఎన్నికలలో సోషల్ మీడియా వారియర్స్ ముఖ్యపాత్ర, సోషల్ మీడియా వారియర్స్ నుండి సలహాలు సూచనలు స్వీకరించి నవంబర్ 30న జరిగే ఎన్నికలకు దిశా నిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావులు హాజరవుతారని ఆయన తెలిపారు. సోషల్ మీడియా విస్తృత స్థాయి సమావేశానికి ములుగు జిల్లాలోని జడ్పీటీసీల, ఎంపీపీల, మండల పార్టీ అధ్యక్షులు, అనుబ ంధ సంఘాల సోషల్ మీడియా ఇంచార్జీలు, అన్ని మండలాల సోషల్ మీడియా కన్వీనర్లు హాజరు కావాలని శీలం మధు కోరారు.

## చింతా అక్కమ్మ పార్థీవ దేహానికి నివాళులర్పించిన సీతక్క

**అంతిమ యాత్రలో పాల్గొన్న సీతక్క**



**మంగపేట అక్టోబర్10, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని కమాలాపురంలో కాంగ్రేస్ పార్టీ ఉమ్మడి జిల్లా కాంగ్రేస్ పార్టీ నాయకులు చింతా పరమాత్మ, పార్టీ సీనియర్ నాయకులు చింతా పున్నారావు తల్లి చింతా అక్కమ్మగారు మృతి చెందడంలో ఆల్ఇండియా మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అక్కమ్మ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మంగళవారం అక్కమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని సీతక్క కమలాపురం చేరుకున్నారు. మృతి చెందిన విషయంపై వారి కుటుంబ సభ్యులను ఆరా తీశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రేస్ పార్టీలో ఒక కుటుంబంగా ఉంటున్న పరమాత్మ, పున్నారావు వారి కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయారని వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. సీతక్క వెంట కాంగ్రేస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, టీపీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి, ములుగు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆక రాధాక్రిష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్‌రెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ చైర్మెన్ పూజారి సురేందర్‌బాబు, బ్లాక్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు, ఎస్టీసెల్ జిల్లా కార్యదర్శి లావుడ్య శ్యాంలాల్, వేమా రవి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ముత్తినేని ఆదినారాయణ, బేవర సత్యనారాయణ, పోడెం నాగేష్, పడమటింటి శ్రీనివాస్, చింత చంద్రావతి, తోట అశోక్, గూడూరు రంజిత్, గాజర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలు ఎమ్మెల్యే నన్నపునేని వైపే

**సుర్జిత్‌నగర్, ఎన్ఆర్ అపార్టుమెంట్ వాసుల పూర్తి మద్దతు**

**పెరుక కులస్తులకు అండగా ఉంటా**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



శివనగర్ పెరుక పరపతి సంఘం నాయకులు ఓల్డ్‌సిటిలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి రానున్న ఎన్నికల్లో



తమ పరపతి సంఘం సభ్యులమే కాకుండా నియోజకవర్గంలోని పెరుక కులస్తులందరం ఏకమై పూర్తి మద్దతు తెలుపుతామని వారు తెలిపారు. అనంతరం 22వ డివిజన్ పోచమ్మ మైదాన్‌లోని ఎఎన్ఆర్ అపార్టుమెంట్ వాసులు రాబోయే ఎన్నికల్లో వారి పూర్తి మద్దతు ఎమ్మెల్యే నరేందర్‌కే అని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అలాగే డివిజన్‌లోని సుర్జిత్ నగర్ కాలనీ వాసులు నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే నరేందర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో సుర్జిత్ కాలనీ వాసులు అన్ని విధాలుగా ఎమ్మెల్యే నరేందర్‌కు మద్దతు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ తూర్పులో ఇప్పటి వరకు చాలా అభివృద్ధి పనులు చేశామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేయడమే కాకుండా పరిశ్రమలు తీసుకు రావడానికి కృషి చేస్తానని తెలిపారు. అంతే కాకుండా అపార్టుమెంట్ వాసులకు, ఎలాంటి సమసనయలు వచ్చినా మిమ్మల్ని కాపాడుకునే జిమ్మేదారి తనది అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్, ఇన్‌ఛార్జీ మావురపు గీత విజయ్ భాస్కర్ రెడ్డి, ఏనుమాముల మార్కెట్ మాజీ చైర్మన్ టి. రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ యెలుగం సత్య నారాయణ, డివిజన్ అధ్యక్షులు, అపార్టుమెంట్ అధ్యక్షులు రవికుమార్, ఆనంద రావు, అపార్టుమెంట్ వాసులు, స్థానిక ప్రజలు, ముఖ్య నాయకులు, పెరుక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జంపింగ్ పేరుతో వినియోగదారులపై విద్యుత్ బిల్లుల మోత

**-తప్పిదమైన వినియోగదారుడే బాధ్యుడా...?**

**-చెప్పులు అరిగేలా తిరుగుతున్న పరిష్కారం కావడం లేదు అంటున్న బాధితులు**

*నల్లబెల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త*





నెలవారి విద్యుత్ బిల్లుల తీసే సిబ్బంది నిర్లక్ష్యంతో యంత్రం జంపింగ్ పేరుతో అధిక యూనిట్లుగా నమోదయి వినియోగదారులపై భారం పడుతున్న అధికారులు పట్టించుకోని సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితుని కథనం ప్రకారం నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన కొండి సదానందం(సదయ్య) ప్రతి నెల 70 రూపాయల నుండి 100 రూపా యలు వచ్చే విద్యుత్ బిల్లు ఈ సంవత్సరం ఫిబ్రవ రిలో ఏకంగా 5024 రూపాయలు విద్యుత్ బిల్లు రావడంతో బాధితుడు అవాక్కయ్యాడు. దీనిపై విద్యుత్ బిల్లు తీసిన సిబ్బందిని వెంటనే అడగడంతో ఇది బిల్లు తీసే యంత్రము జంప్ అయింది అందుకే అధికంగా బిల్లు వచ్చింది. దీని కోసం మండల విద్యుత్ అధికారిని సంప్ర దించమని పేర్కొన్నట్లు బాధితుడు తెలిపారు. దీనిపై విద్యుత్ అధికారికి పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపో యిందని బాధితుడు వాపోయాడు. ఇప్పటి వరకు విద్యుత్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన తన సమస్యను పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. గతంలో అధికారులు దర ఖాస్తు రాసి ఇవ్వండి అని పేర్కొన్న వెంటనే తన సమస్యపై అధికారులకు దరఖాస్తు రూపంలో విన్నవించుకున్న ఇప్పటి వరకు ఫలితం శూన్యమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు 100 యూనిట్ల వరకు విద్యుత్ బిల్లు మాఫీ ఉంటుందని పేర్కొన్నప్పటికీ విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఇలా అధిక బిల్లులు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన తెలిపారు. సిబ్బంది నిర్లక్ష్యంతో వచ్చిన బిల్లుకు సైతం బాధితుడే భరించాలి అని సంబంధిత అధికారులు పేర్కొన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తంతు ఫిబ్రవరి నెల నుండి ఇప్పటివరకు సుమారు 8 నెలలు కావస్తుందని బాధితుడు వాపోయాడు. ఇప్పటికైనా ఇలాంటి నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందితో పాటు స్థానిక విద్యుత్ అధికారులపై ఉన్నతాధికారులు చర్య తీసుకొని తనకు సరైన న్యాయం చేసి అధికంగా వచ్చిన విద్యుత్ బిల్లును వెంటనే మాఫీ చేయాలని బాధితుడు కొండి సదానందం ఉన్నతాధికారులను కోరారు.

# అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, సభలు, ర్యాలీలు చేస్తే కఠినచర్యలు

**- వెస్ట్‌జోన్ డీపీసీ పి.సీతారాం**

*జనగామ టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త*



వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెస్ట్‌జోన్ డీసీపీ పి.సీతారాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాన్యమైన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రజా శాంతికి, జనజీవనానికి ఆటంకం కలిగించరాదని, ప్రజలతోపాటు వాహనదారులకు ఇబ్బందులకు గురిచేసే విధంగా చట్ట వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఆకస్మికంగా ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు, సభలు, ర్యాలీలు నిర్వహించినా, పాల్గొన్న వ్యక్తులపై చట్టపరంగా కేసులు నమోదుచేసి తగుచర్యలు తీసుకోబడుతాయన్నారు. ఏదైనా కార్యక్రమం నిర్వహించాలంటే ముందస్తుగా దరఖాస్తులు చేసుకొని సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారుల నుంచి అనుమతులు పొంది వారు తలపెట్టిన కార్యక్రమాలను నిర్వహించు కోవచ్చు నన్నారు. అదేవిధంగా ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు ర్యాలీలు చేసే వారు ముందస్తుగా అనుమతి తీసుకోవడమే కాకుండా తలపెట్టిన కార్యానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందుపరచవలసి ఉంటుందని, అట్టి కార్యక్రమానికి సంబంధించి సౌండ్‌సిస్టమ్, లేదా బాణాసంచా కాల్చడానికి కూడా అనుమతులు తప్ప నిసరి అని అలా కాకుండా ఎవరైనా డీజే మ్యూజిక్ లేదా లౌడ్‌స్పీకర్లు వాడినట్లయితే అవి ఏర్పాటు చేసిన సంబంధిత యాజమాన్యంపై కూడా కేసునమోదు చేసి వాటిని సీజ్‌చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తే తక్షణమే కేసునమోదు చేసి చర్య తీసుకోబడుతుందన్నారు. ఈ నిబంధనలను ఎవరు ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈసందర్భంగా డీసీపీ హెచ్చరించారు.

## వానరుల నుండి గ్రామస్తులకు విముక్తి

*ఎల్కతుర్తి,ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామాలలో కోతుల బెడద ఉండడంతో ప్రజలకు కంటిమీద కునుకు్క లేకుండా పోయింది. అంతేకాకుండా ప్రజలపై దాడికి సైతం పాల్పడిన సంఘటన లేకపోలేదు. ఈ క్రమంలో రక్షణ కోసం దామెర గ్రామస్తులు యువకులు కలిసి ఇంటికి ఒక రూ.500 చొప్పున జమ చేసుకుని నెల్లూరుకు చెందిన వారిని పిలిపించిసునాయసంగా కోతులను పట్టించి అడవులకు తరలిస్తున్నట్లు వారు తెలిపారు. కోతుల బెడద నుండి గ్రామస్తులు విముక్తి పొందాలని వారు తెలిపారు.

## ఆరోగ్య కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయడం తగదు

**-డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ**

*చెన్నారావుపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



వైద్య ఆరోగ్య శాఖలో ఆరోగ్య శాఖ మంత్రి నిర్దేశించిన ప్రతి పనిని నిర్లక్ష్యం చేయక సకాలంలో పూర్తి చేయాలని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అరోగ్య మహిళ డే కార్యక్రమాన్ని ఆయన సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖలో మొదలు పెట్టిన అన్ని కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా ఉన్నందున ప్రజలకు ఎప్పటికప్పుడు ఆరోగ్య జాగ్రత్తలు చెప్పాలని, జ్వరం వస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులను సంప్రదించాలని తెలిపారు. గ్రామాలలో ఫీవర్ సర్వే చేపట్టాలని వైద్యాధిక ారికి సూచించారు. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రపంచ మానసిక అరోగ్య దినోత్సవం సందర్భంగా గ్రామాలలో సమ స్యలతో బాధ పడుతున్న బాధితులకు టోల్ ఫ్రీ నంబర్ 14416

## బిఆర్ఎస్ రూరల్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



ఎన్నికల నిర్వహణ కోసం నర్సంపేట రూరల్ మండలానికి సంబంధించిన పార్టీ కార్యాల యాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారం భించారు. పట్టణంలోని ద్వార కాపేట్ రోడ్‌లో ఎక్స్చేంజ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా కార్యాలయాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా మండలంలోని రాములోనాయక్ తండాకు చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ ,బిజెపి పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, నాయకులు రాయిడీ రవీందర్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్, గంప రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

*ఐనవోలు,ప్రభాతవార్త*

తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఎస్సై వంగాల నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పున్నేలు గ్రామానికి చెందిన బొల్లం లింగమూర్తి ఇంటికి తాళం వేసి మంగళవారం మద్యాహ్నం పని నిమిత్తం వరంగల్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూడగా తలుపు తాళాలు పగులకొటి ఉండటాన్ని గమని ంచి చోరీజరిగినట్లు గుర్తించారు. వెంటేనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటన స్థలానికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించినట్లు ఎస్సై తెలిపారు. ఇ ంట్లో ఉన్నరూ.40వేలతో పాటు 1/2తులం బంగారం చోరీకి గురైనట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎన్నికల కోడ్లో ఆర్పీలు చీరల పంపిణి

*వరంగల్ అక్టోబర్ 10 ప్రభాతవార్త:*



ఎన్నికల కోడ్ సమయంలో 27వ డివిజన్ అబ్బని కుంటలో ఆర్పీల చీరల పంపిణీ కార్యక్రమం జోరుగా సాగుతుంది. ఎన్నికల కోడ్ సమయంలో ఆర్పీలు నగరంలోని అనేక డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా పనిచేస్తున్నారు. ఆర్పీలపై వెంటనే జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డిమాండ్ చేశారు.

# గ్లైనీగల్స్ గ్లోబల్ హాస్పిటల్ ప్రత్యేక లివర్ క్లినిక్ సేవలు

**ఇపుడు వరంగల్ అజర ఆస్పత్రిలో..**
**లివర్‌మార్పిడి శస్త్రచికిత్సల్లో గ్లైనీ గల్స్ గ్లోబల్ అగ్రగామి**

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 09, ప్రభాతవార్త*



లివర్ మార్పిడి శస్త్రచికిత్సల్లో ఎన్నో అరుదైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తూ దేశంలోనే అగ్రగామిగా కొనసాగుతున్న గ్లైనిగల్స్ గ్లోబల్ ఆస్పత్రిలో ప్రత్యేక లివర్ క్లినిక్‌ను వరంగల్ లోని అజర హాస్పిటల్‌లో ప్రారం భించనున్నట్టు సోమవారం నిర్వహించిన సమావేశంలో ప్రక టించింది. ప్రతినెల రెండో సోమవారం ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు అజర హాస్పిటల్‌లో నిపుణులైన వైద్యుల సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మానవ శరీరంలో అతిపెద్ద అవయం, లివర్ అని లివర్ మన శరీరంలో జీర్ణక్రియ, జీవక్రియ, రోగ నిరోధక శక్తిని పెంచడంతఓ పాటు పిత్త రసాల ఉత్పత్తితో పాటు ఎన్నో జీవన క్రియలకు కీలకంగా పని చేస్తుందన్నారు. ప్యాలీ లివర్, ఆల్కహాల్, హైపటైటీస్‌బి, హైపటైటీస్ సి వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు, హైపాటిక్ సిరల్లో అవరోధం, డ్రగ్ పేరిత కాలేయ గాయాలు, విల్సన్ వ్యాధి వంటి జన్యుపరమైన వ్యాధులతో పాటు ఇతరత్రా కారణాల వల్ల కాలేయ వ్యాధులు పెరుగుతున్నాయన్నారు. కాలేయ పనితీరు క్షీణించినపుడు అనేక రకాల అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందన్నారు. కొన్ని సార్లు ప్రాణాంతకంగా మారుతుందన్నారు. ప్రస్తుతం భారత దేశంలో మధుమేహం, ఊబకాయం వారి సంఖ్య పెరుగుతోందదన్నారు. ఈ రెండు పరిస్థితులు లివర్ వ్యాధులు పెరగడానికి కారమణ మవుతున్నా యన్నారు మనం తినే ఆహార విధానాలు మారుతున్న జీవన శైలి, ఉరుకుల పరుగుల జీవితంతో ఎంతో మంది లివర్ జబ్బులే కాకుండా దయాబెటిస్, గుండె సంబంధిత సమస్యలకు దారి తీయవచ్చని సీనియర్ కన్సల్టెంట్ హెపటాలజిస్ట్, లీడ్ ట్రాన్సుప్లాంట్ పిజిషియన్ డాక్టర్ చందన్‌కుమార్ తెలిపారు. లివర్ వ్యాధులను ముందుగా గుర్తించి నిపుణుల పర్యవేక్షణలో సరైన సమయంలో చికిత్స తీసుకోవడం ద్వారా నివారించవచ్చని మన శరీరంలో పునరుత్పత్తికి కలిగిన ఏకైన అవయం లివర్ అని లివర్ సంబంధ వ్యాధుల పట్ల ప్రజల వద్దకే నిపుణఫుల సేవలను అందిం చేందకు వరంగల్‌లో ప్రత్యేక లివర్ క్లినిక్‌ను ఏర్పాటు చేసినట్టు సీనియర్ కల్సల్టెంట్ హెవటోబిలియరి లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ అమర్‌నాథ్ రాజు తెలిపారు. లివర్ క్యాన్సర్, లివర్ ఫెయిల్యూర్, అక్యూట్ ఆన్ క్రానిక్ లివర్ ఫెయిల్యూర్ పిల్లల్లో జన్యు, జీవ క్రియ వ్యాధులతో బాద పడుతున్న వారిలో లివర్ మార్పిడి శస్త్ర చికిత్స సకాలంలో చేయించు కోవడం వల్ల సాధారణ జీవితం గడప వచ్చునని కన్సల్టెంట్ హెపటోబిలియరి లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ రాజ్‌గోపాల్ ఆచార్య తెలిపారు. హైదరాబాద్‌లోని లకిడికాపూల్‌లోని గ్లైనిగల్స్ గ్లోబల్ హాస్పిల్ భారత దేశంలోనే బహుళ సంరక్షణ సూపర్ స్పెషాలిటీ హాస్పి టల్‌లో ఒకటిగా ప్రసిద్ధి చెందిందన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన వైద్యులు, అత్యుత్తమ వైద్య సదుపాయాలతో సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేయడంలో గ్లైనిగల్స్ గ్లోబల్ హాస్పిటల్ ముందుందన్నారు. 2003లో విజయవంతంగా కాలేయం మార్పిడి శస్త్ర చికిత్స కార్యక్రమాన్ని ప్రారంభించి దేశంలోనే రెండోవ అతిపెద్ద ట్రాన్సప్లాంట్ కేంద్రంగా అగ్రగామిగా కొనసాగుతుందన్నారు. ఇప్పటి వరకు 980 కంటె ఎక్కువ కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలతో పాటు పిడియాట్రిక్ లివర్ మార్పిడి శస్త్ర చికిత్సలు చేసిన అద్భుత రికార్డు మరియు రోగులకు వైద్య సేవలు అందించడంలో గ్లైనీగల్స్ గ్లోబల్ హాస్పిటల్ నమ్మకాన్ని పొందిందన్నారు ఇతర వివరాలకు 040 3064444 నెంబర్‌లో సంప్రదించ వచ్చని అజర మేనేజింగ్ డైరెక్టర్ శివ సుబ్రమణ్యం,డాక్టర్ చందన్ కుమార్, డాక్టర్ రాజగోపాల చారి, డాక్టర్ అమరనాథ్ రాజు, సీఇఒ వెంకటేశ్ తెలిపారు.

వరంగల్ వార్త

## మాజీ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 24వ డివిజన్ మట్టెవాడలో మడిపల్లి కృష్ణగౌడ్, సిటీ మహిళా ప్రెసిడెంట్ నారగోని స్వప్న మురళీ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళలు, పురుషులు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మాజీ మంత్రి కొండా సురేఖ కండువా కప్పి సాదరకంగా పార్టీలోకి ఆహ్వానించారు. బిఎస్‌పి పార్టీ జిల్లా మహిళా కన్వీనర్ సోమలక్ష్మి ఆ పార్టీ రాజీనామా చేశారు. తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ మహిళ ప్రెసిడెంట్‌గా కాంగ్రెస్ పార్టీలో చేరగా కొండా సురేఖ కండువా కప్పి ఆహ్వానించారు. ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక అవకాశం ఇద్దామని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆరు పథకాలను తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి మండలంలో ఈ పథకాలన్నీ ఇస్తామని తెలిపారు.

మహాలక్ష్మి, మహిళలకు 2500, గ్యాస్ సిలిండర్ 500, ఆర్టీసి బస్సులో ఉచిత న ప్రయాణం, రైతు భరోసా ప్రతి ఏటా 15,500, కవులకు, రైతులకు 12000. వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్, గృహలక్ష్మి, ప్రతిఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, యువ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల వరకు విద్యా భరోసా, చేయూత కింద నెలకు 4వేల పెన్షన్, 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా ఇవ్వడం జరగుతుందని సురేఖ తెలిపారు.

# నగరంలో అడ్డు అదుపు లేని ఇసుక దందా

**విచ్చలవిడిగా వెలుస్తున్న ఇసుక అడ్డాలు**
**ఉదయాన్నే ఇసుక ట్రాక్టర్లతో స్థానికుల తీవ్ర అవస్థలు**
**ఫిర్యాదులు వస్తున్నా పట్టించుకోని అధికారులు**

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



వరంగల్ మహానగరంలో 22వ డివిజన్ పోచమ్మ మైదాన్, దేశాయ్‌పేట రహదారి గుండా అలాగే 13వ డివిజన్‌లోని దేశాయ్‌పేట చిన్నవడ్డెపల్లి చెరువు వద్ద రోడ్లపై ఇసుక అక్రమ దందా విచ్చలవిడిగా సాగిస్తున్నారు. ఈ ఇసుక అక్రమ దందా రోడ్డుకు ఇరువైపులా సుమారు 60కి పైగా ట్రాక్టర్లు రోడ్డు మీద నిలిచి ఉంటాయి. ఈ దందా వల్ల ఉదయం 6 నుంచి 12 గంటల వరకు విచ్చలవిడిగా రోడ్లపై ట్రాఫిక్ అంతరాయం కలిగించడమే కాకుండా పోచమ్మ మైదాన్ నుంచి దేశాయ్‌పేట రోడ్డు ప్రాంత పరిధిలో వ్యాపార సము దాయాలు, స్థానిక వ్యాపారస్తులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దారిపొడవునా ఇసుక ట్రాక్టర్లతో ఇబ్బంది పడుతున్నామని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందినప్పటికి సంబంధిత అధికారులు, పోలీసులు కూడా పటిప్టంచుకోవడం లేదని స్థాని కులు ఆరోపి స్తున్నారు. ఉదయం 6 గంటలకే దేశాయ్‌పేట 80 పీట్‌రోడ్డుకు ఇరు వైపులా నిలిపి స్థానిక దుకాణదారులకు, వచ్చి పోయే వాహనాలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నా రని స్థానికుల వాపోతున్నారు. గతంలో గుర్తు తెలియని ఇసుక ట్రాక్టర్ వేగంతో డివైడర్‌ను ఢీకొట్టడంతో డివైడర్ దెబ్బతిని పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నగర ప్రాంత పరిధిలో ఇసుక ట్రాక్టర్ల వలన ఎందరో అమాయక ప్రాణాలు కోల్పోయిన ఘటనలు జరిగినప్పటికి సంబంధిత అధికారులు మాముళ్ల మత్తులో పడి నగరం లోకి ఇసుక ట్రాక్టర్లను నియంత్రించలేకపోతున్న అధికారుల తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇసుక తరలించే కొన్ని ట్రాక్టర్లకు ఎలాంటి అనుమతి పత్రాలు, సరైన వాహన పత్రాలు, డ్రైవర్లకు లైసెన్సులు లేకపోవడం అపుడపుడు మైనర్లు కూడా ట్రాక్టర్లు నడపడం పరిపాటిగా మారింది. ఇంత బహిరంగంగా ఇసుక అక్రమ దందా కొనసాగుతున్న స్థానికుల నుంచి విమ ర్శలు వెల్లువె త్తుతున్నా సంబంధిత అధి కారులు పట్టించు కోకపోవడం పట్ల కొంతమంది సంబంధిత అధికారుల నుంచి ప్రజాప్రతి నిధుల వరకు మాముళ్ల ముడుతున్నాయని ప్రజలతో పాటు ప్రజా సంఘాలు బహిరంగంగా ఆరోపి స్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పదించి ఈ ఇసుక మాఫియాను నియంత్రించి నగరంలో పెరిగిపోతున్న ట్రాఫిక్‌కు అంత రాయం కలగకుండా అధికారులు తప్పకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పోచమ్మ మైదాన్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు

**7,50,060 డబ్బులు స్వాధీనం చేసుకున్న పోలీసులు**

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



ఎన్నికల నియామవళి అమల్లోకి వచ్చిన సందర్భంగా వరంగల్ పోలీసు కమిషనర్ ఎ.వి.రంగనాథ్ ఆదేశాల మేరకు నగరంలో పోలీసుల విస్తృత స్థాయిలో తనిఖీలు చేపడుతన్నారు. ఈ క్రమంలోనే మంగళవారం వరంగల్ ఎసిపి బోనాల కిషన్ నేతృత్వంలో సిఐ ఎన్.వెంకటేశ్వర్లు మట్టెవాడ, సిఐ ముష్క శ్రీనివాస్ ఇంతిజార్గంజ్, సిఐ సురేష్‌గౌడ్ మిల్స్ కాలనీ వారి సిబ్బందితో 11 గంటల నుంచి 2 గంటల వారకు పోచమ్మ మైదాన్ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించగా ముగల వేణు, మడికొండ వద్ద 3 లక్షల రూపాయలు, బాబులు సుదర్శన్ మర్రివెంకటయ్య కాలనీ, వరంగల్ 4,50,060 మొత్తం మొత్తం 7,50,060 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు.

## హుస్నాబాద్ కాంగ్రెస్ టికెట్ పై అభిమానుల అయోమయం

**ఏ మాజీ నేతకు మొండి చేయి ఇస్తుంది కాంగ్**
**లోకల్ ధీమాతో ప్రవీణ్ బీసీ బలంతో పొన్నం**

*భీమదేవరపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ కేటాయింపు పై అభిమానుల అయోమయంలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత పెద్దదైన హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వర్గ పోరులో ఉన్నది. మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ఒక వర్గంగా కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఒక వర్గంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చీలి ప్రచారం కొనసాగిస్తున్నారు. నిన్నటి వరకు అత్యంత సఖ్యతగా ఉండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవాలని కాంక్షతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన నేతలే ఎడ ముఖం తేడా ముఖంగా ఉండటం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరాశతో ఉండటం గమనార్హం. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి తనకి టికెట్ వస్తుందని ఆశాభావంతో ప్రత్యర్థులు ఎవరూ లేరని ధీయాతో దరఖాస్తు చేయకముందే పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న గడపగడపకు కాంగ్రెస్ అనే కార్యక్రమంతో ప్రచారాన్ని శ్రీకారం చుట్టి హుస్నాబాద్ నియోజ కవర్గంలోని ఏడు మండలాల్లో 100 గ్రామాలకు పైగా ప్రచారం చేస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ పార్టీని బలోపేతం చేయడం జరిగింది. టికెట్ వస్తుందనే నేపథ్యంలో దిమాతో దరఖాస్తు చేసుకున్న తర్వాత కూడా మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్



రెడ్డి గడపగడప కార్యక్రమం ప్రచారాన్ని చేపట్టారు. కాంగ్రెస్ జాతీయ పార్టీలో బీసి గాలి వేయడంతో పొన్నం ప్రభాకర్ రాష్ట్ర లోని అధికారంలోకి వస్తుందని భావనతో మంత్రివర్గంలో చోటు అభిస్తుందని హుస్నాబాద్ టిక్కెట్ను ఆశిస్తున్నారని పార్టీలో ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా ప్రవీణ్ రెడ్డి హుస్నాబాద్ స్థానికత బలంతో నినాదంతో పొన్నం ప్రభాకర్ బీసీ బలంతో టికెట్ లభిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారని పార్టీ కార్యకర్తలు అంచనా వేస్తున్నారు. కామ్రేడ్ ఆశాభావంతో జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి పొత్తులో భాగంగా సిపిఐ టికెట్ హుస్నాబద్ కేటాయించాలని జాతీయస్థాయిలో పోరాటం కొనసమెరుపు.



జనగామ వార్త

# ప్రజాసంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

**-ప్రతిపక్షపార్టీల ఎత్తులను చిత్తుచేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలి**

**- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి**



*రఘునాథపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త :*

అన్నివర్గాల ప్రజల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని మండెలగూడెం, రామరాయనిబంగ్లా, మేకలగట్టు, జాఫర్‌గూడెం, అశ్వరావుపల్లి, వెల్ది గ్రామాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా కడియం శ్రీహరి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తొమ్మిదేళ్లలో రైతులను రాజులుగా చేసేందుకు సీఎం కేసీఆర్ ఉచితంగా నాణ్యమైన విద్యుత్, రైతుబంధు, రైతుబీమా అందుబాటులో ఎరువులు, పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడం, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్‌తో నేడు దేశంలో నెంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణ పేరొందిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ పథకాల్లో ఏ ఒక్క పథకం కూడా అమలు చేయడం లేదన్నారు. ప్రధాని మోడీ గుజరాత్‌లో రూ. 8వందలు, కర్నాటకలో కాంగ్రెస్ రూ. 12వందల పెన్షన్ ఇస్తున్నారని అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో హామీలు ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీ వాటిని అమలు చేయక అక్కడి ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో గెలిచి మళ్లీ అదే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఎన్నికలు రాగానే ప్రజలనుమోసం చేసేందుకు ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని చెబుతు ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల వేళ విపక్షపార్టీల మోసపూరి మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి బీఆర్ఎస్‌పార్టీకి ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అభివృద్ధి ఏమిటో చూపిస్తానని కోరారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మారజోడు రాంబాబు, జడ్పీటీసీ బొల్లం మణికంఠ, మండల అధ్యక్షులు వారాల రమేష్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య, మార్కెట్ డైరెక్టర్ శివరాత్రి రాజు, మాజీ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెండ్లి మల్లారెడ్డి, నాయకులు ఏదునూరి గట్టేశం, లోనెశ్రవణ్, హుస్సేన్‌నాయక్, బిక్కునాయక్, బొంగు ఐలయ్య, రంగు అంజయ్యగౌడ్, సర్పంచ్‌లు ఉత్తెపు ఉమారాణి, సత్యనారాయణ, యాదగిరి, కిరణ్, వెంకట్‌నాయక్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 10 ప్రభాతవార్త :*



స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడి ఉందని విద్యుత్‌శాఖ రాష్ట్ర నాయకులు వడ్లకొండ పరుశరాములు అన్నారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం వెనుకబడి ఉందని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కడియం, ఎమ్మెల్యే రాజయ్య మధ్య విమర్శలు తప్ప నియోజకవర్గ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. అభివృద్ధిని కోరుకోవాలంటే మూడోవ్యక్తికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. తాను నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేయడానికి ముందుకు వస్తున్నానని, ప్రజలంతా తనను ఆదరించాలని పర్శరాములు కోరారు. కార్యక్రమంలో బదావత్ రాంధన్, జోద్‌యాకూబ్, అశోక్, రాజు, నరేష్, మహేష్, గుగులోతు నరేష్, ప్రవీణ్, రాజు, శేఖర్, మహేందర్, హాలీం, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శిగా నలమాస రమేష్

*పాలకుర్తి, అక్టోబరు 10 ప్రభాతవార్త :*



మండలంలోని ముత్తారం గ్రామానికిచెందిన నలమాస రమేష్‌గౌడ్‌ను గౌడ జనహక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ మంగళవారం నియామక పత్రాన్ని అందచేశారు. గత రెండు సంవత్సరాలుగా సంఘం పటిష్టతకోసం గౌడ హక్కుల కోసం రమేష్ పనిచేశారని తెలిపారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ జిల్లాలో మండలంలో గౌడ జనహక్కుల సమస్యల కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, సిద్దిరాములు, పోశాల వెంకన్న, జిల్లా అధ్యక్షులు జి. ఉప్పలయ్య, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

*తరిగొప్పుల, అక్టోబరు 10 ప్రభాతవార్త :*

మండలపరిధిలోని బొంతగట్టు నాగారం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ నరేష్‌తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బొత్తలపర్రె శివారు చింతల తండా గ్రామానికిచెందిన భూక్య సీతారం(45) వ్యక్తిగత పనుల నిమిత్తం సాయంత్రం మండలకేంద్రానికి తన ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో బొత్తలపర్రె గ్రామానికి చెందిన ముండావర్ వీరన్న ద్విచక్రవాహనంపై మితిమీరిన వేగంతో వెళ్లుతూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొట్టగా తీవ్రంగా గాయపడిన సీతారాంను కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ సీతారాం మంగళవారంఉదయం మృతిచెందాడు. మృతుడి భార్య స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు వ్యక్తి మరణానికి కారణమైన ముండావర్ వీరన్నపై కేసునమోదు చేయడం జరిగిందని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు.

## విశ్వకర్మ యోజన పథకాన్ని వినియోగించుకోవాలి

*తరిగొప్పుల, అక్టోబరు 10 ప్రభాతవార్త :*



ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం చేపట్టారు. ముఖ్య అతిథిగా జనగామ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం మూడులక్షల రూపాయలు 18రకాల చేతివృత్తుల వారికి ఆర్థిక పరిపుష్టిని పెంపొందించడానికి దోహదపడుతుందని, ఈ సదవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్గు సురేష్‌గౌడ్, రాష్ట్ర నాయకులు రాందాస్, బండప్రసాద్, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు ఎడేల్లి రామ్ నర్సింహ్మారెడ్డి, తలకొక్కుల శ్రీనివాస్, రామ్ బ్రహ్మచారి, కొన్నెరాజు, చిలువేరు వెంకటేశ్, ముక్కెర అశోక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ మండల కోఆర్డినేటర్‌గా బూడిద సదానందం

*లింగాలఘణపురం, అక్టోబరు 10 ప్రభాతవార్త :*



లింగాల ఘణపురం కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినే టర్‌గా నవాబుపేటకు చెందిన బూడిద సదానందం ఎన్నికయ్యారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర నవాబుపేటకు చెందిన బూడిద సదానందం లింగాలఘణపురం కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్‌గా నియమించింది. ఈసందర్భంగా జిల్లా, మండల ముఖ్యనాయకులు సదానందంకు శుభాకాంక్షలు తెలియచేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 10 ప్రభాతవార్త :*



స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నియోజకవర్గ స్టేషన్‌ఘన్‌పూర్ మహిళా కోఆర్డినేటర్ కుందూరుజ్యోతిరెడ్డి, చిల్పూర్ మండలం మహిళా కోఆర్డినేటర్ వడ్లూరి మౌనిక, సరస్వతి, కుందూరు రఘునాథ్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా సింగపురం ఇందిర వారికి పార్టీ కండువాలుకప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుభాష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల అధ్యక్షులు జులుకుంట్ల శిరీషరెడ్డి, మాజీ జడ్పీటీసీ గుర్రం యాదగిరి, మండల సీనియర్ నాయకులు గట్టు కోటేశ్వర్, సింగపురం సమ్మయ్య, యువజన నాయకులు కందూరు శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ ఇన్‌చార్జి జానీ బాబా, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సీపీఎం నాయకుల పరామర్శ

*పాలకుర్తి, అక్టోబరు 10 ప్రభాతవార్త :*



మండల కేంద్రానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు కమ్మగాని సోమయ్య మృతిచెందగా మంగళవారం సీపీఎం మండల కమిటీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమయ్య భౌతికకాయంపై సీపీఎం జెండా కప్పి నివాళులర్పించారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సోమయ్య మృతి సీపీఎం పార్టీకి తీరని లోటు అన్నారు. సీపీఎం బలోపేతంకోసం కృషిచేశాడని కొనియాడారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఆర్. సోమయ్య, చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, సోమసత్యం, అశోక్‌బాబు, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, నాగయ్య, కమ్మగాని నాగన్న, రమేష్, చిట్యాల యాకయ్య, సోమేశ్వరరావు, బండి కొండయ్య, బండిరాజయ్య, మూల మహేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతీ పిల్లవాడిలో నైపుణ్యం గుర్తించాలి

**-సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్**

*జనగామ టౌన్, అక్టోబరు 10 (ప్రభాతవార్త) :*

మానసిక, దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు ప్రతీ పిల్లవాడిలో ఒక నైపుణ్యం ఉంటుందని దానిని ప్రతీ తల్లి మొదటగా గుర్తించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ సూచించారు. మెంటల్ హెల్త్‌డేను పురస్కరించుకుని మంగళవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ఆధ్వర్యంలో భవితస్కూల్, స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ మాట్లాడుతూ మానసిక, దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు ప్రతీ పిల్లవాడిలో ఒక నైపుణ్యం ఉంటుందని దానిని ప్రతీ తల్లి మొదటగా గుర్తించాలని, దానిపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తే మానసిక వైకల్యంతో బాధపడుతున్న, శారీరక వైకల్యంతో బాధపడుతున్న పిల్లలు సైతం గొప్పవారిగా తీర్చిదిద్దబడుతారని తెలియచేశారు. పిల్లల



సమస్యలను అడిగి తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కారం అయ్యేదిశగా సదస్సుకు వచ్చిన అధికారులకు, తగుసలహాలు, సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా వాటర్ సమస్య, టాయ్‌లెట్స్, ఫిజియోథెరపీ గురించి తగు చర్యలను తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు నేర్పించాల్సిందిగా సూచించారు. ఈకార్యక్రమంలో జడ్జీహెచ్ఎం జి.శంకర్‌రెడ్డి, ఎంఎన్‌వో బి.రాజేంద్ర, చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీందర్, ఎస్‌వోలు టి.రాజు, బి.నర్సింహరావు మాట్లాడుతూ భవిత సెంటర్‌లో 125మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారని తెలిపారు. మొత్తం జిల్లాలో 861మంది ఉన్నట్లు తెలియచేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది ఎట్టబోయిన జ్యోత్స్న, న్యాయవాదులు రాగళ్ల శ్రీహరి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కనే కర్ర యార్డులు...

**-ప్రమాదాలకు నిలయంగా మారిన యార్డులు**

**-పట్టించుకోని అధికారులు**

*ములకలపల్లి, అక్టోబర్ 10 (ప్రభాతవార్త) :*

నిబంధనలకు విరుద్ధంగా ఓ వ్యక్తి కర్ర యార్డును రోడ్డు పక్కన ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం ప్రమాదాలకు నిలయమైంది. అటుగా వచ్చిపోయే వాహనాలు రాత్రి సమయంలో రోడ్డుపైకి వచ్చిన కర్రలు కనపడక ప్రమాదాలబారిన పడుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని జగన్నాధపురం, ముత్యాలంపాడు, ముత్యాలంపాడు వాగు వద్ద, రాజాపురం తదితర ప్రాంతాల్లో జామాయిల్ కర్రకు సంబంధించి యార్డులు ఏర్పాటు చేసుకుని వారి వ్యాపారాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. జగన్నాధపురం యార్డు వద్ద సమీపంలోనే దేవాలయం ఉండటంతో పాటు



నిత్యం భక్తులు రద్దీతో ఉంటున్న ఈ ప్రాంతంలో కర్రయార్డు ఉండటంతో పాటు కర్రలు జారి రోడ్డుపైకి రావడంతో ఈ ప్రాంతం ప్రమాదకరంగా మారింది. అలాగే ముత్యాలంపాడు, ముత్యాలంపాడు వాగు, రాజాపురం ఇలా ప్రతిచోటా ప్రమాదాలకు ఇవి కారణభూతాలు మారుతున్నాయి. అసలు వ్యాపారులు ఏర్పాటు చేసిన ఈ కర్ర యార్డులకు అనుమతులు ఉన్నాయా...లేవా అనేది అనుమానమే. పాల్వంచ-దమ్మపేట ప్రధాన రహదారి కావడంతో పాటు నిత్యం ప్రజలు, వాహనదారులు తిరిగే రహదారిపై ఇలా గుట్టలు గుట్టలుగా జామాయిల్ కర్రలను పేర్చి యార్డుల్లా నిర్వహిస్తూ జీరో దందాను వ్యాపారాలు నడుపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ యార్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా మారింది. ఒకవేళ అగ్నిప్రమాదాలు సంభవిస్తే ఈ యార్డుతో పాటు చుట్టుపక్కల ఉన్న ఇళ్లు సైతం ప్రమాదానికి గురికావాల్సిందే అని ప్రజలు మండిపడుతున్నారు. ఇంత జరుగుతున్నా వీటిపై అధికారులు కన్నెత్తి కూడా చూడటంలేదని మరోవైపు ఈ ప్రాంతాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కర్రయార్డుల నిర్వహణకు సంబంధించి ఇటు పంచాయతీ అటు అటవీశాఖ అధికారులను అడిగినప్పటికీ ఎవరికి వారు తమకు సంబంధంలేదంటే...తమకు లేదని ఒకరిపై ఒకరు పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కర్రయార్డులను రోడ్డుకు దూరంగా తరలించేలా చూడాలని, ఒకవేళ వీటికి అనుమతులు లేకపోతే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లను నిర్లక్ష్యం చేస్తున్న యాజమాన్యం

**- హోదాకు తగ్గ ఉద్యోగం కలిపించే వరకు పోరాటం ఆపం**

**- జీఎం కార్యాలయం ఎదుట ధర్నా**

*కొత్తగూడెం, అక్టోబర్ 10 - (ప్రభాతవార్త):*

బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలో కీలక భూమిక పోషిస్తున్న మైనింగ్, టెక్నికల్ సిబ్బంది పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, పేరుకే ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లుగా పేర్కొంటున్నారే తప్ప తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య ఆరోపించారు. డిమాండ్ల పరిష్కారం కోరుతూ సింగరేణి మైనింగ్ స్టాఫ్, టెక్నికల్ స్టాఫ్ సబ్ కమిటీల సంయుక్త



ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించారు. సంస్థకు ఎనలేని సేవలందించి పురోభివృద్ధికి తోడ్పాటును అందించి అనారోగ్య కారణాలతోమెడికల్ అన్‌ఫిట్ అయిన మైనింగ్, టెక్నికల్ సిబ్బందికి సరైన గౌరవం దక్కడం లేదన్నారు. హోదా తగ్గకుండా సర్ఫేస్ ఉద్యోగం కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని, సర్ఫేస్ సూటబుల్ జాబ్‌ఇవ్వాలని ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉన్న హయాంలో యాజమాన్యంతో అగ్రిమెంట్ కుదర్చుకున్నారని, ఈ అగ్రిమెంట్‌ను అమలు చేయకుండా అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్‌ను బదిలీ కార్మికుల కంటే హీనంగా విధులు అప్పగిస్తూ ఊడిగం చేయించుకుంటున్నారని ఆరోపించారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో అధికారులను కాపాడుకూంటూ మైనింగ్, టెక్నికల్ సిబ్బందిపై క్రమశిక్షణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, మల్లికార్జున్‌రావు, క్రిష్టోఫర్, గట్టయ్య, మధుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## అమ్మచారిటబుల్ ట్రస్టు చేయూత

*పాలకుర్తి, అక్టోబరు 10 (ప్రభాతవార్త) :*



మండలకేంద్రానికి చెందిన మానసిక వికలాంగుడు రహీమ్ రెహమాన్‌ల ఆర్థిక పరిస్థితి బాగోలేక తిండికికూడా ఇబ్బందిపడుతున్న విషయం తెలుసుకున్న ట్రస్టు ప్రతినిధులు వారిని పరామర్శించి 25కిలోల బియ్యం, నెలసరిపడా నిత్యావసర సరకులను ముచ్చింతల కిరణ్ సహకారంతో మంగళవారం అమ్మచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేయూత అందించారు. ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జి.హరీష్, ఇరుగు ఎల్లేష్, జీడి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లాను, బీఆర్ఎస్‌ను తరిమికొడుతాం

**-జనగామలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం**

*బచ్చన్నపేట, అక్టోబరు 10 (ప్రభాతవార్త) :*



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనగామలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని, ఆ పార్టీని చిత్తుగా ఓడిస్తామని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ అన్నారు. ఈసందర్భంగా బచ్చన్నపేటలో ఆయన మాట్లాడుతూ జనగామ ప్రజలను మరోసారి మోసం చేయడానికి డబ్బుసంచులతో వస్తున్నారని, ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా మరిచి తమ అన్యాయాలకే సంక్షేమ పథకాలు అమలుచేస్తూ పేద ప్రజలను విస్మరిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈసారి జనగామలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌పార్టీకి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఇప్పటికే రెండుసార్లు మోసపోయాం ఈసారి మోసపోమని జనగామ గడ్డ నీతికి నిజాయితీకి మరోపేరు లాంటిందని, ఇవాళ ముత్తిరెడ్డి పనికిరాడు అని టీఎస్ఆర్‌టీసీ చైర్మన్ ఇచ్చి పల్లారాజేశ్వర్‌రెడ్డిని ముందుకు మీరుపట్టుకొస్తే దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లు ఉందన్నారు. ఈసారిఎట్టిపరిస్థితుల్లో జనగామలో కొమ్మూరిప్రతాప్‌రెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు.

## దాతృత్వాన్ని చాటుకున్న ఎక్స్‌లెంట్..

**-తలసేమియాతో వ్యాధితో బాధపుడుతున్న చిన్నారికి రూ.1లక్ష 26వేలు ఆర్థికసాయం.**

*మణుగూరు రూరల్,అక్టోబర్ 10 (ప్రభాతవార్త):*

మణుగూరు మండల కేంద్రంలోని ఎక్స్‌లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు,అధ్యాపక బృందం,మేనేజ్‌మెంట్ మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ప్లైవెల్ కాలనీ బ్రాంచ్ ఉన్నత పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న చిన్నారి కె.షణ్ముఖ్ తలసేమియా వ్యాధితో గత కొంత కాలంగా బాధపడుతోంది.ఆపరేషన్ చేయాలంటే సుమారు రూ.15లక్షల వరకు అవుతాయని డాక్టర్లు చెప్పడంతో చిన్నారి తల్లిదండ్రులు పేద వారు కావడంతో..తోటి విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సాయంగా రూ.81,083 అందజేయగా, ఉపాధ్యాయ బృంధం రూ.34,916 అందజేశారు. ఎక్స్‌లెంట్ పాఠశాల యాజమాన్యం రూ.10వేలు మొత్తంగా రూ.1,26,000ల చెక్కును పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావు చేతుల మీదుగా విద్యార్థిని తల్లిదండ్రులకు అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సింగరేణి ఎన్నికల్లో బీఎంఎస్‌ను గెలిపించాలి

## కేటికే 5వ గని మీటింగ్‌లో కీర్తిరెడ్డి

*భూపాలపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త*

కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నిరంతరం పనిచేస్తున్న బీఎంఎస్‌ను సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో సోమవారం సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అద్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణిలో అధికార పార్టీ రాజకీయ జోక్యంతో తల్లి సింగరేణి సంస్థను అమ్మటానికి సిద్దపడిందని, ఇది చేతగాని యాజమాన్యం వల్ల కార్మికుల ఓట్లతో గెలిచిన టీబీజీకేఎస్ యూనియన్ అధికారుల వద్ద ఫైరవీ సంఘంగా మారిందని అన్నారు. గుర్తింపు సంఘం విధానాల మూలంగా సింగరేణి కార్మికుల ఆత్మగౌరవం దెబ్బతిందని, స్వరాష్ట్ర



పాలనలో సింగరేణికి ఆర్థిక కష్టాలు వచ్చాయని, సింగరేణి సంస్థకు తెలంగాణ ప్రభుత్వం 24,750 కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు ఏరియర్స్ ప్రభుత్వ ఖజానా నుండి చెల్లించటం లేదని, కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి భూగర్భం నుండి బొగ్గు వెలికి తీసి దేశానికి వెలుగులను ఇస్తుండగా సింగరేణి సంస్థకు ప్రతి ఏటా రాయల్టీ రూపంలో 14 వేల కోట్లను చెల్లిస్తుందని అన్నారు. 11వ వేతన ఒప్పందం 23 నెలల ఏరియర్స్‌ను తెలంగాణ ప్రభుత్వ ఖజానా నుండి ఇచ్చినట్లు ఎంఎల్‌సి కవిత ప్రకటించటం దురదృష్టకర మన్నారు. 11వ వేతన ఒప్పందం విషయంలో 19 శాతం మినిమం గ్యారెంటీ బెనిఫిట్, 25 శాతం అలవెన్సుల పెరుగుదల బీఎంఎస్ నాయకుల పోరాట ఫలితం అన్నారు. బొగ్గు గనుల ప్రవేటీకరణ విషయంలో స్పష్టత లేని కవిత సింగరేణి ఓపెన్‌కాస్టులలో బొగ్గు ఉత్పత్తిని కాంట్రాక్టర్‌లకు అప్పగించి, పర్మినెంట్ కార్మికుల ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్న విషయం కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బ్రాంచీ కార్యదర్శులు వెలబోయిన సుజేందర్, రాసకట్ల నర్సింగరావు, అల్లం శ్రీనివాస్, భాస్కర్, లక్‌పతి, సుజేందర్, ఈర్ల సదానందం, రంగనాయకులు జనార్ధన్, మల్లారెడ్డి, తాండ్ర మొగిలి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘ భవన నిర్మాణంకు నిధుల మంజూరుకు హామీ

*భూపాలపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గౌడ సంఘం భవన నిర్మాణం కోసం తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కోటి రూపాయలను కేటాయిస్తామని హామీ ఇవ్వటం జరిగిందని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, గౌడ సంఘాల జేఏసి చైర్మన్ బుర్ర రమేష్ వెల్లడించారు. భూపాలపల్లి నియోజక వర్గ పర్యటనకు వచ్చిన ఐటీ శాఖ మంత్రి జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ చేయటం జరిగిందని, ఆ సందర్భంగా గౌడ సంఘ భవనం కోసం నిధులు కేటాయించాలని కోరగా హామీ ఇవ్వటం జరిగిందన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గౌడ కులస్తుల కోసం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి 30 గుంటల స్థలం కేటాయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తుల అభివృద్ధికి సహకరిస్తుందని మంత్రి హామీ ఇచ్చినట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు బొనగాని యాదగిరిగౌడ్, వరంగల్ జేఏసి కన్వీనర్ చిర్ర రాజు, రాష్ట్ర నాయకులు పల్లే లక్ష్మణ్‌రావు, తాటి అశోక్, బుర్ర కుమారస్వామి, శ్రీపతి ప్రభాకర్‌గౌడ్, పులి వేణుగోపాల్‌గౌడ్, వేముల మల్లేష్‌గౌడ్, కోల రాయమల్లు గౌడ్, బుర్ర సదానందంగౌడ్, కంకటి రాజవీరుగౌడ్, బొనగాని రమేష్‌గౌడ్, తాళ్లపల్లి స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాకు పెన్షన్ ఇప్పించండి

*భూపాలపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని సెగ్గెంపల్లికి చెందిన బౌతు గోరేశ కడు పేద కుటుంబం. ఆమే భర్త కోల్పోగా, ఆమెకు బిడ్డ గుడ్డిది, బిడ్డకు ఇద్దరు సంతానం. జీవనోపాది లేక పనిచేయలేక పెన్షన్ కోసం గత కొన్ని రోజులుగా మున్సిపల్ కార్యాలయం చుట్టూ పెన్షన్ ఇవ్వాలని తిరుగుతుండగా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవటం లేదు. పేదరికంలో మగ్గుతున్న గోరేశ కుటుంబం విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి పెన్షన్ ఇప్పించాలని కోరుకుంటున్నారు.

## మాకు డబుల్ బెడ్ రూంలు కేటాయించాలి

*భూపాలపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త*



నిరుపేదలమైన మాకు డబుల్ బెడ్ రూంలను మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద పేదలు నిరసనకు దిగారు. కార్యాలయంలో బైఠాయించిన పేదలు తాము అన్ని విధాలుగా డబుల్ బెడ్ రూంలకు అర్హత ఉన్నా అధికార పార్టీకి చెందిన వారు తమకు ఇండ్లు కేటాయించకుండా డబ్బులు ఇచ్చిన వారికి కేటాయించారని ఆరోపించారు. ప్రభుత్వం పేదల కోసం నిర్మించామని చెప్పి ఇండ్లు ఉన్న వారికి, డబ్బులు ఇచ్చిన వారికి డబుల్ బెడ్ రూంలను కేటాయించటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు డబుల్ బెడ్ రూంలు కేటాయించే వరకు ఇక్కడి నుండి వెళ్లమని తేల్చి చెప్పారు. ఈ విషయంలో భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి సంఘటన స్థలంకు చేరుకోని అధికారుల దృష్టికి తీసుకుపోతామని హామీ ఇవ్వటంతో నిరసన విరమించారు.

## తీన్మార్ మల్లన్న అభ్యర్ధిగా రవిపటేల్

*భూపాలపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి నియోజక వర్గం నుండి బీసీ వర్గం నుండి తీన్మార్ మల్లన్న పార్టీ నుండి ఎంఎల్ఎ అభ్యర్ధిగా రవి పటేల్ పోటీ చేయనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన రవి పటేల్ గత 2018 ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్ధిగా పోటీ చేయగా, 2021 పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్ధిగా పోటీ చేశారు. ఈ సారి ప్రజా సేవ లక్ష్యంగా తీన్మార్ మల్లన్న ఆశయాలకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయటం కోసం భూపాలపల్లి నియోజక వర్గం నుండి మరో మారు బరిలో నిలిచారు. జిల్లాలో అనేక సేవా, సామాజిక కార్యక్రమాలను చేపట్టిన రవిపటేల్ ఈ సారి తమకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామానికి చెందిన ఒక బాబుకు 12 లక్షల 50 వేలతో లివర్ సర్జరీ, అందుకుతండాకు చెందిన ఒక బాబుకు ఐదు మాసాల పాటు 150000 ఖర్చు చేసి ఫిజియోధేరఫి చేయించటం జరిగింది. కాటారం మండలం బొప్పారం గ్రామంలో అనపర్తి రాజేశంకు పక్షవాతం వస్తే అతనికి 50 వేల ఆర్థిక సహాయం అందించారు. మహాముత్తారం గ్రామంలో ఒక వికలాంగునికి 50 వేల ఆర్థిక సహాయం అందించాడు. ఎంతో మంది నిరుపేదలైన వారికి చనిపోతే దహన సంస్కారాల కోసం నగదును అందజేయటంతో పాటు నిత్యావసర సరుకులను అందించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న వారు పట్టించుకోనందున ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలను చేపట్టిన తనకు అధికారం వస్తే ప్రజలకు మరిన్ని సేవలను అందిస్తామని వెల్లడించారు. ఒక బీసీ బిడ్డకు ఇస్తే ప్రజా సేవకు అంకితమై, నిరంతం వారి కోసం పనిచేస్తానని ప్రకటించారు. బీజేపీ, బిఆర్ఎస్, కాంగ్రేస్ నాయకులు నిజస్వరూపం గుర్తించి ప్రజా సేవకు అంకితమైన నాకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు.

## పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలి

*భూపాలపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త*



పట్టణంలో నిరుపేదలైన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని 4వ వార్డు కౌన్సిలర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అద్యక్షుడు కన్నం యుగదీశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలు, రోజువారి కూలీలు, ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని కోరటం జరిగిందన్నారు. కేటాయించిన లీస్టును పరిశీలన చేయటంతో పాటు విచారణ చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## అభ్యంతరాలపై పిర్యాదు చేయాలి

*భూపాలపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని భాస్కర్‌గడ్డ డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నచో లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయాలని మున్సిపాలిటి కమీషనర్ అనిల్‌కుమార్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. ఇండ్ల కేటాయింపు విషయంలో అభ్యంతరాలను అన్హరుల పూర్తి ఆధారాలతో పిర్యాదు వారం రోజుల లోపు చేయాలని, పిర్యాదులపై విచారణ నిర్వహించిన అనంతరం అనర్హత ఉంటే వారికి కేటాయించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను రద్దు చేయటం జరుగుతుందని వెల్లడించారు.

## డబుల్ అక్రమాలపై విచారణ జరపాలి

*భూపాలపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపులో అవకతవకలు, అక్రమాలు జరిగినందున విచారణ జరపాలని పట్టణ కాంగ్రేస్ అద్యక్షుడు ఇస్తావత్ దేవన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో ఎంతో మంది నిరుపేదలు ఉండగా ఇండ్లు ఉన్నవారికి ఇండ్లు కేటాయించటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అధికార పార్టీకి చెందిన నాయకులు అధికారులను అడ్డం పెట్టుకొని ఒక్కోక్కరి వద్ద నుండి లక్ష నుండి రెండు లక్షల వరకు దండుకొని ఇండ్లు ఉన్నవారికి, అనర్హులకు కేటాయింపు చేయించారని ఆరోపించారు. పేదల కోసం నిర్మించిన ఇండ్లను అధికార పార్టీ నాయకులు అమ్మి సొమ్ము చేసుకున్నారని, ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి అర్హత కలిగిన పేదలకు అందించాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమంలను చేపడతామని దేవన్ వెల్లడించారు. ఈసమావేశంలో వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్, బట్టు కర్ణాకర్, పొనగంటి శ్రీనివాస్, ఫాజిల్, వెంకీయాదవ్, నోముల నారాయణ, పృధ్వీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారంలో వరుస దొంగతనాలు

*ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త:*

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మండల కేంద్రానికి చెందిన నింద్రకంటి నాగేశ్వరరావు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి తలుపులు పగలగొట్టి దొంగలుపడి విలువైన 15 తులాల బంగారం, 80 తులాల వెండి, రూ.4లక్షల నగదు చోరికి పాల్పడినట్లు బాధితులు వాపోయారు. ఏజెన్సీలో దొంగలు రెచ్చిపోవడంతో ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోతుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. స్థానిక ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపడుతున్నారు. ఫింగర్ ప్రింట్స్ క్లూస్ టీం వివరాలు సేకరిస్తున్నారు.

# ఎన్నికల కోడ్ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి...

## విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

*కారేపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :*

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన క్రమంలో విధుల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎన్నికల కోడ్ నిబంధనలు కనుగుణంగా పనులు చేయాలన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పంచాయితీ కార్యదర్శులతో ఎన్నికల కోడ్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.... గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో ఇతర



కార్యాలయాల్లో ప్రచారాలకు సంబంధించి ఏలాంటి కరపత్రాలు, ప్లెక్సీలు, వాల్ రైటింగ్ ఇలాంటివి పూర్తిగా తొలగించాలన్నారు. ఎన్నికల వేళలో బైక్ ర్యాలీలకు సంబంధించి అనుమతులు తప్పనిసరిగా ఆయా పంచాయితీల పరిధిలో అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గ్రామ పంచాయితీలలో ఏలాంటి పనులు, క ఆర్యక్రమాలు న్విహించేటప్పుడు ప్రజా ప్రతినిధులను పిలవాల్సి న అవసరం లేదన్నారు. ఆయా పంచాయితీలలో అనుమతులు లేకుండా సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ప్రభుత్వ వాతావరణంలో సాగేందుకు ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబందనలను, సూచనలను తప్పక పాటించానల్నారు. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకుని పని చేయాలన్నారు.

# అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా: మదన్‌లాల్

*-మదన్‌లాల్ సమక్షంలో 48 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక-నన్ను ఆశీర్వదించి గెలిపించండి: బానోతు మదన్‌లాల్*

*కొణిజర్ల,అక్టోబర్10,ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ సమక్షంలో కొణిజర్ల మండలంలో కొణిజర్ల గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన 48 కుటుంబాలు బిఆర్ఎస్‌లో





చేరారు. మండల పార్టీ కార్యాలయం నందు బోడపోతుల బాబు సమక్షంలో కసిమల్ల సతీష్, కసిమల్ల సుధాకర్ ఆధ్వర్యంలో 40 కుటుంబాలు, చింతల రామలక్ష్మణులు, యామా సునీత ఆధ్వర్యంలో 5 కుటుంబాలు, వైఎస్ఆర్‌టిపి చింతల వాసు ఆధ్వరనయంలో 3 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బానోతు మదన్‌లాల్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడండి మరోసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి, ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను మూడోసారి దీవించండి అని అన్నారు. నవంబర్30న జరిగే శాసనసభ ఎన్నికల్లో వైరా అభ్యర్థిగా పోటీ చేస్తున్న నున్న కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మరింత నియోజకవర్గ అభివృద్ధి కోసం మీ అందరికి అందుబాటులో ఉంటూ అండగా ఉంటూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీకి పెద్ద ఎత్తున ప్రజా ఆదరణ వస్తుందని ఈ రాష్ట్రంలో కెసిఆర్ చేపట్టిన ప్రతి సంక్షేమం మరల కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చిరంజీవి, ఏలూరు శ్రీనివాసరావు, జిల్లా



నాయకులు పోట్ల శ్రీనివాసరావు, పాముల వెంకటేశ్వర్లు, కిలారి కిరణ్‌కుమార్, జడల మల్లేష్‌యాదవ్, దొడ్డపనేని రామారావు, పొట్లపల్లి జీడయ్య, దావ విజయ్, చల్లగుండ్ల రమేష్, కొమ్మినేని వెంకటేశ్వర్లు, మౌలానా, కల్వకుంట్ల వెంకటరత్నం, చల్లా నర్సింహారావు, మీటునాయక్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన వంద కుటుంబాలు

*కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని తాళ్ళూరు వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్, టిడిపిల నుంచి 100 కుటుంబాలు మంగళవారం జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా జట్పీటిసి మాట్లాడుతూ బీఆర్ఎస్ చేస్తున్న, చేసిన అభివృద్ధి పనులకు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు, గ్రామంలో ప్రతి దళిత కుటుంబానికి ఆర్థికాభివృద్ధికి దళితబంధు, సిసి రహదారులు, అంతర్గత రహదారులు, గ్రంథాలయం, అలుగు వాగుపై బ్రిడ్జి నిర్మాణం, ఆసరా పింఛన్లు తదితర మౌలిక వసతులు, గ్రామం ఇరువైపులా బిటి రోడ్లు, కోట్లాది రూపాయలతో కేవలం, తాళ్ళూరు వెంకటాపురంలో మాత్రమే కేటాయించి అభివృద్ధి చేయటం పట్ల బీఆర్ఎస్ పార్టీకి అండగా



ఉండేందుకు పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా అండగా ఉంటామని వివరించారు. పార్టీలో చేరిన వారిలో మోదుగు సుదర్శన్, అరిగెల బాబు, మోదుగు రవి, మోదుగు ప్రభాకర్‌రావు, పుల్లయ్య, మోదుగు స్వరాజ్యం, అరిగెల రమేష్, రావూరి నవీన్, ధర్మారావు, ప్రభాకర్‌రావులతో పాటు మరి కొన్ని కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బారావు, ఎంపిటిసి మేరమ్మ, గ్రామప్రముఖులు అంజయ్య, పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ నీటి కోసం రైతుల పడిగాపులు

*కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని రైతులు సాగర్ నీటి కోసం కాలువ కట్టపై పడిగాపులు కాస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం సాగర్ వద్ద ఎడమ కాలవకు నీరు విడుదల చేయటంతో పంటలు చేతికొచ్చే దశలో ఎండిపోతుండటంతో ఎంతో ఆశతో నీటి కోసం కాల్వ కట్టపైనే పడిగాపులు కాస్తూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అధికారులు అదుగో వస్తున్నాయి... ఇదిగో వస్తు న్నాయి... అంటూ ఎంతో ఆశతో సమాధానం చెబుతున్నారు. నీరు ఎంత వస్తున్నవి, ఎంత వస్తున్నవి చెప్పట్లేదని రైతులు తెలుపుతున్నారు. కొన్ని పంటలు చివరి తడి మరి కొన్ని పంటలు తడిపి రక్షించుకుందామనే ఆశతో ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్నారు. మరి కొందరు



కాల్వకట్టపై వాహనాలతో భోజనాలు కట్టుకుని రాకపోకలను కొనసాగిస్తూ అక్కడే ఉంటున్నారు. ఏదైనప్పటికి సాగర్ నీరు ఈ పంటలను రక్షించే నా అని ఒకరినొకరు ప్రశ్నించుకుంటున్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## 12న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్10, ప్రభాతవార్త*

ఈ నెల 12న మున్సిపాలిటి పరిధిలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో జిల్లాస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, ఉపాధ్యక్షుడు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, కిషోర్, సెక్రటరీ నాగమణిలు తెలిపారు. క్రీడాకారులు, వ్యాయామ ఉపాద్యాయులు ఉదయం 8గంటల కల్లా హాజరు కావాలని తమ వెంట పదొవతరగతి మెమో, మున్సిపాలిటి నుండి వయసు ధ్రవీకరణ పత్రం తీసుకరావాలన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ఈ నెల 25న సూర్యాపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

## క్రీడా ఉత్సవాల ఎంపిక



*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్10, ప్రభాతవార్త*

ఈ నెల 12, 13వ తేదీల్లో జిల్లాలోని రెడ్యాల, కొత్తగూడలో క్రీడా ఉత్సవాల ఎంపిక జరుగుతుందని డిప్యూటి డైరెక్టర్ ఎర్రయ్య, జిల్లా స్పోర్ట్స్ అధికారి దరావత్ మోహన్‌నాయక్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ గిరిజన పాఠశాల, వసతిగృహాల బాలబాలికల డివిజన్‌స్థాయి క్రీడాపోటీలు ఏటిడివో పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాల రెడ్యాల, కొత్తగూడ ఏటిడివో పాఠశాలలో వసతిగృహ విద్యార్థులకు ఎంపిక ప్రక్రియ ఉంటుందన్నారు. వసతిగృహ వార్డెన్‌లు, వ్యాయామ ఉపాద్యాయులు ఉదయం 9గంటలకల్లా హాజరుకావాలని తెలిపారు.

## రాష్ట్రంలో రాబోయేది బిజెపియే

**-బిజెపి గిరిజనమోర్చ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్‌నాయక్**



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్10, ప్రభాతవార్త*

రాష్ట్రంలో త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని బిజెపి గిరిజనమోర్చ రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. పల్లెపల్లెకు బిజెపి ఇంటింటికి హుస్సేన్‌నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా పట్టణంలోని కెజిఎన్ కాలనీ, ఎంపి క్యాంప్ కార్యాలయంతోపాటు పట్టణంలోని పలు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్‌వి కల్లబొల్లి మాటలని డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని అమాయక ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. దళితబంధు, గిరిజన బంధు పేరిట ఆయా వర్గాల ప్రజలను ఓటుబ్యాంకుగా సిఎం కేసీఆర్ వాడుకుంటున్నాడని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ శశివర్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సురేందర్, మండల అధ్యక్షుడు నవీన్, ఆకుల శ్రీను, ఎంపిటిసి మదన్‌నాయక్, బాలు, సందీప్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగించాలి

నెల్లికుదురు, అక్టోబర్ 10,(ప్రభాతవార్త)

యుద్ధ ప్రాతిపాదికన వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకుగాను చేపట్టాల్సిన వ్యాధి నిరోధక టీకలపై ప్రజలకు అవగాహన కలిగించి,టీకాలు తీసుకునే విధంగా జాగృతం చేయాలని డిప్యూటి డిఎంఅండ్ఎచ్ఓ అంబరీష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పిఎచ్సీలో అస్పత్రి డాక్టర్ వంశీ కృష్ణతోపాటు సిబ్బందితో ఐఎఐ ప్రత్యేక కార్యక్రమంపై పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో బాగంగా గతంలో 2సంవత్సరాలలోపు పిల్లలు టీకాలు ఇచ్చినప్పుడు వేసుకోకుండా తప్పిపోయిన వారిని గుర్తించడంతోపాటు వారికి టీకాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఎచ్ఓ సిబ్బంది కృష్ణ, అర్జున్‌రావు, సిఎచ్ఓ శ్రీనివాస్, శాంతమ్మ ఎచ్ఈఓ వెంకటేశ్వర్లు, స్టాఫ్‌నర్సు పద్మావతి, పద్మారాణి, రవి, శ్రీనివాస్, సూపర్‌వైజర్లు పార్మసిస్టు తదితరులు పాల్గొన్నారు.



# గులాబీ జెండా ఎగరువేయడం ఖాయం

## అభివృద్ధి చేశా... ఆశీర్వదించండి

## రేగా కాంతారావు

పినపాక, అక్టోబర్ 10, (ప్రభాతవార్త)

నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ఎంతో అభివృద్ధి చేశానని రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించి మళ్లీ గులాబీ జెండాను నియోజకవర్గంలో ఎగురవేద్దామని రేగా కాంతారావు అన్నారు మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన 23 గ్రామ పంచాయతీలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా భావించి పార్టీ బలోపేతం చేస్తూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసే వివరించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. రాబోయే 47 రోజులు గ్రామాల్లో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు విస్తృతంగా పర్యటించి తెలంగాణ



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. మోసపూరిత వాగ్దానాలు చేసే పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. గతంలో పోలిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనుల కళ్ల ముందే కనిపిస్తుందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలువునిచ్చారు. రాష్ట్రంలో పేద, బడుగు బలహీన వర్గాలకు సిఎం కేసిఆర్ అండగా నిలుస్తూ వారి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రఅవిర్భావం తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలు సంక్షేమం కోసం నిరంతరం పనిచేసిన సిఎం కేసిఆర్‌కు అందరూ అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని మళ్లీ భారీ మెజార్టీతో గెలిపిస్తాయని అన్నారు. పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, తనను నియోజకవర్గ ప్రజలు మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. సిఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్ సహకారంతో పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత అన్నారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేసే నాయకుడిని ప్రజలు మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్, ఆత్మకమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు రవిశేఖర్ వర్మ, బత్తుల వెంకటరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, యువజన సంఘం నాయకులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయులు దాట్ల వాసుబాబు, రాయల సత్యనారాయణ, పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూటబుల్ ఉద్యోగం ఇవ్వాలి

## -మణుగూరు ఏరియా ఏఐటీయూసీ

## బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్

మణుగూరు, (ప్రభాతవార్త), అక్టోబర్ 10 :

సింగరేణి సంస్థలో పని చేస్తూ మెడికల్ అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్ సూపర్‌వైజర్లు, ట్రేడ్స్ మెన్, ఈపీ ఆపరేటర్లకు సూటబుల్ ఉద్యోగం ఇవ్వాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవో ఓసీ-2లో జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. జాతీయ సంఘాలు, ఇతర సంఘాలతో ఇప్పటికే యాజమాన్యం ఒప్పందం చేసుకుందని ఇటీవల విడుదల చేసిన సర్క్యూలర్‌లో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అంటూ నిబంధనలు విధించారని అన్నారు. ట్రేడ్స్ మెన్, ఈపీ ఆపరేటర్లకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తక్షణమే కంపెనీ విడుదల చేసిన సర్క్యులర్‌లో నిబంధనలు మార్పులు చేయాలని అన్నారు. తొలుత ఇదే అంశంపై ఏరియా డీజీఎం(పర్సనల్)కు వినతి పత్రం అందజేశారు. బ్రాంచి నాయకులు రాంనర్సయ్య, మేకల ఈశ్వర్, ఆవుల నాగరాజు, నంబూరి శ్రీను, పుల్లారావు, రవికుమార్, శ్రీనివాసరావు, సాయిప్రకాష్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## -ఇంటివద్దకే తపాలా సేవలు

అశ్వాపురం, అక్టోబర్10, (ప్రభాతవార్త)

కేంద్రప్రభుత్వం ప్రతి పల్లెలో పోస్టాఫీసును ఏర్పాటుచేసి దాని ద్వారా అందిస్తున్న సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఐపీఓ సుచేందర్ కోరారు. మంగళవారం మొండికుంట బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో ఏర్పాటుచేసిన పోస్టల్ డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి ఖాతా 250రూపాయలతో ప్రారంభించవచ్చని, లక్షా యాభైవేలు మించకుండా పొదుపు చేసుకోవచ్చని తెలిపారు. టైమ్ డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, మంత్లీ ఇన్‌కం స్కీం, సీనియర్ సిటిజెన్ సేవింగ్స్ స్కీం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, కిసాన్ వికాస పత్రం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్, ఐపిపిబి, ఇన్సూరెన్స్ సేవల గురించి వివరించారు. ప్రతి ఒక్కరికి ఆధార్ తప్పనిసరిగా మారిన నేపథ్యంలో ప్రజల ఇంటివద్దకే వెళ్ళి సేవలు అందించాలని తపాలాశాఖ నిర్ణయించిందన్నారు. 300రూపాయలు చెల్లిస్తే 10లక్షల రూపాయల ప్రమాద బీమా పోస్టల్ కార్యాలయాలలో అందుబాటులో వుందన్నారు.

# తొర్రూరు వార్త

## పెయింటర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

పెద్దవంగర, అక్టోబర్10, (ప్రభాతవార్త)



మండలకేంద్రంలో పెయింటర్స్ యూనియన్ మండలస్థాయి నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షునిగా జలగం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సోమారపు పరుశురాం, కోశాధికారిగా దంతాలపల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షునిగా దంతాలపల్లి సతీష్, కార్యదర్శిగా దంతాలపల్లి జయరాజ్, సలహాదారులుగా గుంటుక యాకన్న, సోమనర్సయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. పెయింటర్స్ యూనియన్ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

తొర్రూరు, అక్టోబర్ 10, (ప్రభాతవార్త)




డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు అన్నారు. మంగళవారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బిజెపి క్రియాశీల పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని సహకారం చేసిందని కానీ కేసీఆర్ కుటుంబం మాత్రమే తెలంగాణ తెచ్చినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. ఓటమి ఎరుగని నాయకుడు అని గొప్పలు చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్‌రావు సంతలో పశువులను కొన్నట్లు పక్కపార్టీ వాళ్ళను బిఆర్ఎస్ పార్టీలో చెర్చుకోవడం మంచి పద్దతి కాదని విమర్శించారు. ఎన్ని కుట్రలు పన్నినా ఈసారి ఎర్రబెల్లి పాలకుర్తి ప్రజల చేతిలో ఓటమి తప్పదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపిని ప్రజలు ఆదరి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పల్లె కుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, 15వ వార్డు కౌన్సిలర్ కొలువుల శంకర్, ఎస్సీ మోర్చ జిల్లా ఇంచారి అలిసేరి రవిబాబు, నాయకులు మంగళపల్లి యాకయ్య, రాజేష్, ఉపేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

## -మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్

మణుగూరు, (ప్రభాతవార్త), అక్టోబర్ 10 :



ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మున్సి పాలిటీ లోని విఠల్‌రావు నగర్‌లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో పాల్గొని మాట్లాడారు. తొలుత హెల్త్ క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, రమాదేవి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల నిర్వహణపై సమీక్ష

**సమావేశమైన నిర్వాహకులు**

**గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

గూడూరులో ఈ సంవత్సరం దసరా ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లకు నిర్వాహకులు సిద్దమవుతున్నారు. ఈమేరకు మంగళవారం సమావేశమైన నిర్వాహకులు ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణను రూపొందించుకున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా హిందూ ఉత్సవ సమితి, గ్రామపంచాయతీల సంయుక్త ఆధ్వర్యంలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించాలనే లక్ష్యంతో మంగళవారం ఉదయం స్థానిక గ్రామపంచాయతి కార్యాలయంలో సర్పంచ్ రమేష్‌నాయక్ నేతృత్వంలో నిర్వాహకులు సమావేశమయ్యారు. ఇందుకొరకు నిర్వాహక కమిటిని ఏర్పాటు చేసుకొని ఆ తర్వాత మరోమారు నిర్వాహకులు స్థానిక శివాలయ ప్రాంగణంలో సమావేశమయ్యారు. దసరా వేడుకల్లో భాగంగా పట్టణంలోని అంగడి మైదానంలో రావణ సంహార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన పనులను చర్చించి భాధ్యతల వారీగా కమిటీలను ఏర్పాటు చేసారు. ఈ వేడుకల నిర్వహణకు సుమారు రూ.4.50 లక్షల వరకు వ్యయం చేయాల్సి వస్తుందని అంచనా వేసుకోగా ఇందులో రూ.1 లక్ష గ్రామ పంచాయతి నుండి అందజేసేందుకు సర్పంచ్ హామీ ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని



ఎప్పటిలాగానే విరాళాల రూపంలో సమకూర్చుకునేందుకు నిర్ణయించారు. ఈ సన్నాహక సమావేశంలో సర్పంచ్ రమేష్‌నాయక్‌తో పాటు నూతనంగా భాధ్యతలు అప్పగించిన బీరం శ్రీపాల్‌రెడ్డి, మేర్గు మల్లేష్‌గౌడ్, హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, శివాలయ కమిటి ప్రతినిధులు పెసరి శివ, గాదె సాగర్, బొల్లికొండ రాజుగౌడ్, వార్డు సభ్యులు రాసమల్ల యాకయ్య, శివకృష్ణలతో పాటు గోపగాని యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల చెక్‌పోస్టు వద్ద నగదు పట్టివేత

**గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని భూపతిపేట వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్‌పోస్టు వద్ద ఓ వాహనదారుడి వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా ఉంచుకున్న నగదును మంగళవారం పట్టుకున్నారు. ఈ వివరాలను గూడూరు ఎస్ఐ రాణాప్రతాప్ వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో మండలంలోని భూపతిపేట వద్ద జాతీయ రహదారిపై ఎన్నికల చెక్‌పోస్టు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలను నిర్వహిస్తున్నారు. కాగా మంగళవారం కూడా వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో మండలంలోని



పొనుగోడు గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ అనే వ్యక్తి ప్రయాణిస్తున్న డిసిఎం వాహనాన్ని తనిఖీ చేయగా అతని వద్ద రూ.4.45 లక్షలు గుర్తించడం జరిగిందని, సంబంధిత మొత్తానికి సరైన ఆధారాలు చూపకపోవడంతో ఆ మొత్తాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. ఈ వాహనాల తనిఖీలో గూడూరు సిఐ ఫణిధర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరు కూడా తమ వెంట రూ.50 వేల కంటే ఎక్కువ ఉంచుకోవద్దని, ఒకవేళ అంతకంటే ఎక్కువ మొత్తంతో వాహనాలపై ప్రయాణిస్తే సదరు మొత్తానికి అవసరమైన ఆధారాలు దగ్గర పెట్టుకోవాలని కోరారు. సరైన పత్రాలు చూపకపోతే డబ్బు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల చెక్‌పోస్టు వద్ద పోలీసులతో పాటు ఇతర అధికారులు కూడా ఉంటారని, సంయుక్తంగానే వాహనాల తనిఖీలు నిర్వహిస్తారని గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు.

# బిజెపి గిరిజన సభను జయప్రదం చేయాలి

**గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

ములుగులో ఈనెల 11న ములుగులో జరగనున్న బిజెపి గిరిజన సభకు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బిజెపి గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు గుగులోతు రాంబాబునాయక్ విజ్ఞప్తి చేసాడు. ఈమేరకు మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడారం సమ్మక్క, సారాలమ్మ దేవతలను దర్శించుకున్న తర్వాత ఈ గిరిజనసభ ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ములుగులో రూ.900 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు కృతజ్ఞతగా ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజన సంక్షేమం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చిత్తశుద్దితో కృషి చేస్తున్నదన్నారు. ఈ సభకు గిరిజనులు పెద్దెత్తున తరలివచ్చి తమ ఆశీర్వాదాలు అందించాలని కోరారు. బిజెపిరాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్‌లు ఈ గిరిజన సభలో పాల్గొననున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల నాయకులు బొప్పిడి శేఖర్‌రెడ్డి, నరేష్, రాజు, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

# 52వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు ప్రారంభం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో 52వ జోనల్



మైన్స్ రెస్క్యూ పోటీలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. ఆర్జీ 2 ఏరియా మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో ఈ పోటీలు జరుగుతున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జి.వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ రీజియన్ 1 ఉమేష్ ఎం.సావర్కర్ హాజరయ్యారు. డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె.శ్రీనివాస్ మరో విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా డిఎంఎస్ హెచ్ఆర్ 2 ఎన్.నాగేశ్వర్ రావు, ఎడిఎంఎస్ (ఓహెచ్) డాక్టర్ జార్జ్ జాన్, డిడిఎంఎస్ హెచ్ఆర్ 3 జ్ఞానేశ్వర్, డిడిఎంఎస్ హెచ్ఆర్ 2 బానోతు వెంకన్న, డిడిఎంఎస్ నెల్లూర్ కె.అప్పల నాయుడు, డిడిఎంఎస్ మెకానికల్ దిలీప్ కుమార్, డిడిఎంఎస్ ఎలక్ట్రికల్ గౌరవ్ లడ్డా, డిడిఎంఎస్ హెచ్ఆర్ 1 సనత్ కుమార్, డిడిఎంఎస్ హెచ్ఆర్ 2 ప్రేమ్‌కుమార్, డిడిఎంఎస్ హెచ్ఆర్ 1 కలమలేష్ కుమార్ వర్మ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పాల్గొన్న సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ రీజియన్ 1 ఉమేష్ ఎం.సావర్కర్ ముందుగా రెస్క్యూ పతాకాన్ని ఎగురవేసి, రెస్క్యూ టీం సభ్యుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించి, పోటీలు డిక్లేర్ చేశారు. రెస్క్యూ ఈవెంట్స్ జిడికె 7ఎల్ఇపి మైన్‌లో జరుగుతున్నాయి. ఫస్టయిడ్‌కు సంబంధించిన టెస్ట్‌లు మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో నిర్వహించచడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఎఎల్‌పిలో జరిగిన ప్రమాదంలో రెస్క్యూ విధులు నిర్వహించిన రెస్క్యూ సిబ్బందిని అభినందిస్తూ, మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాల నాయకులు అయిలి శ్రీనివాస్, కె.రాజ్‌కుమార్, దావు రమేష్, ధర్మపురి, టి.రాజారెడ్డి, యాదగిరి సత్తయ్య, సల్ల రాజేందర్, విశ్వనాథ్, రాజు, కె.వీరాసా ్వమి, ఉదయ్ కుమార్, ఎస్.మల్లేష్, జి.రాములు, సిఎంఓఎఐ



అధ్యక్షులు జక్కం రమేష్, జిఎం సేఫ్టీ కార్పొరేట్ గురవయ్య, ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్య నారాయణ, జిఎం రెస్క్యూ ఎస్.వెంకటేశ్వర్లు, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ 3 జిఎం సుధాకర్ రావు, ఎఎల్‌పి జిఎం వెంకటేశ్వర్లు, జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్.సాంబయ్య, జిఎం సేఫ్టీ బిపిఎ రీజియన్ కెహెచ్ఎన్ గుప్తా, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, మెడికల్ ఆఫీసర్స్, ఇతర అధికారులు, రెస్క్యూ సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# బతుకమ్మ చీరెల పంపిణీ



**కేసముద్రం రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరెల పంపిణీలో భాగంగా మంగళవారం మండలంలోని వెంకటగిరి గ్రామంలో సర్పంచ్ మాదారపు సత్యనారాయణరావు పంపిణీ చేశారు. ఆయన వెంట గ్రామపార్టీ అధ్యక్షుడు సోల్లేటి సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు గోలి శివ తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండపల్లి క్రాస్‌రోడ్డు వద్ద తనిఖీ కేంద్రం ఏర్పాటు



**కేసముద్రం రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

ఎన్నికల కమీషన్ ఎన్నికల కోడ్ అమలు చేసినందున మండలంలోని కోరుకొండపల్లి క్రాస్‌రోడ్డు వద్ద తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు తాళ్లూరి దామోదర్, ఎస్సై కోకిల తిరు పతిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసేంతవరకు నిరంతరాయంగా వాహన తనిఖీలు ఉంటాయ న్నారు. ఆధారిత పత్రాలు లేకుండా నగదు, వస్తువులను తరలించడం చట్టప్రకారం నేరం అని అట్టివారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# గంగారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా అశోక్

**గంగారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**





గంగారం మండలంలో నూత ూనంగా ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేస ుకున్నారు. ఈమేరకు మంగళవారం నిర్వహించిన ఎన్నికలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా కూనూరి అశోక్ (వార్త) ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా బూర్క యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా పల్లె సురేష్, ఉపాధ్యక్షులుగా ఎడల్లపల్లి శంకర్, శ్రావణ్, సహ కార్యదర్శిగా శ్రీధర్, కోషాధికారిగా జాడి భరత్, సహ కోషాధికారిగా నెమురుగొమ్ముల రవీందర్, పర్యవేక్షణ కమిటి సభ్యులుగా ప్రతాపని సంతోష్, ముఖ్యసలహాదారుడుగా జున్ను దేవేందర్, కార్యవర్గ సభ్యులుగా జనగం ముత్తయ్య, సకిరబాయిన కృష్ణ, సంతోష్, ముత్తయ్య, సురేందర్, ప్రవీణ్, రవీందర్‌లు ఎన్నికైనట్లు ప్రకటించారు.

# రాష్ట్రస్థాయి ఖోఖోకు సుస్మిత

**గంగారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడలకు గంగారం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థిని ఈసం సుస్మిత ఎంపికైంది. అండర్ 17 విభాగంలో ఈనెల 8న జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడల్లో తన ప్రతిభను ప్రదర్శించిన సుస్మిత రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం యాకలక్ష్మి, పిడి ఈసం నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈనెల 13, 14 తేదీల్లో నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర క్రీడల్లో సుస్మిత పాల్గొననున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన సుస్మితను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించండి

## ఈఆర్ఓ,బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

## అధికారులు, సిబ్బందికి ఎన్నికల నియమావళిపై అవగాహన

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 09, ప్రభాతవార్త*



రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం నోటిషికేషన్ సోమవారం విడుదల చేసిన సందర్భంగా ఎన్నికల కమిషన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించా లని ఈఆర్ఓ, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యా లయంలోని కౌన్సిల్ హాల్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసిసి) అవగాహనపై అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈఆర్ఓ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన 24 బల్దియా పరిధిలోని నియోజకవర్గాల పరిధిలోని గల ప్రభుత్వ,విశ్రాంత గృమాలు, పాఠశాలలు, విద్యాసంస్థలపైన ఉన్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, బ్యానర్లు, పోస్టర్లు, పెయింటింగ్‌లు వెంటనే తొలగించాలన్నారు. పరకాల నియోజకవర్గానికి చెందిన 3 డివిజన్‌లు, వర్ధన్నపేటకు చెందిన 13 డివిజన్‌లు వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో మొత్తం డివిజన్‌లు బల్దియా పరిధిలోకి వస్తాయని, కోడ్ అమలులోకి వచ్చిన 48 గంటల్లో పబ్లిక్ స్థలాలు, పార్కులు, సమావేశ స్థలాల్లో పార్టీలకు చెందిన రాతలు, పెయింటింగ్స్, గోలపై ఉంటే వెంటనే సున్నం వేయించాలన్నారు. ముఖ్య ఆరోగ్యాధికారి, శానిటరి సూపర్‌వైజర్లు సమన్వయం చేసుకుంటూ ఆ రాతలు తొలగించేలా చూడాలన్నారు. 72 గంటల్లో పబ్లిక్ స్థలాల్లో, ప్రయివేటు ప్రాపర్టీస్, అపార్ట్‌మెంట్‌లు, సూపర్ మార్కెట్‌లు, షాపింగ్ మాల్స్, ప్రయివేట్ పాఠశాలలపై రాజకీయ పార్టీలకు చెందిన సమాచారం తొలగించా లన్నారు. బిల్ కలెక్టర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ జవాన్లు, బిల్డింగ్ ఇన్స్ పెక్టర్లు యూనిట్‌గా ఏర్పడిన ఇందులో ఆర్‌ఐలు, ఆర్‌ఓలు కూడా ఉంటారని ఇందులో టిపిబిఓలు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని వీరిపై అసిస్టెంట్ సిటి ప్లానర్లు, డిప్యూటీ కమిషనర్‌ల పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఎన్నికల నియామవళి అమలు సందర్భంలో క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురైతే అధికారులను సంప్రదించాలని, ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వా ఈసిఐ నియమావళి ప్రకారం ఉద్యోగులు, బల్దియాలో విధులు నిర్వహిస్తున్న అన్ని విభాగాల సిబ్బంది పార్టీల కండు వాలు, జెండాలు ధరించడం ఎన్ని కల సమావేశ్రాల్లో, ర్యాలీల్లో పాల్గొనడం నిషిద్ధ మన్నారు. ప్రధానంగా పారిశుధ్య సిబ్బంది, ఆర్‌పిలకు అధికారులు అవగాహన క ల్పించి పాల్గొన కుండా చూడాలని, ఉల్లంఘు నలకు పాల్పడితే చర్యలు తప్పవని ఈఆర్ఓ అన్నారు. బిల్ కలెక్టర్, ఆర్‌ఐలు ఆర్‌ఓలు, డిప్యూటీ కమిషనర్‌లు పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంజనీరింరగ్ అధికారులు అగ్రిమెంట్ పూర్తి అయి టెండర్ ప్రక్రియ పూర్తి అయి గ్రౌండ్ అయిన అభివృద్ధి పనులు కొనసాగించాలని, వీటికి సంబంధించిన పూర్తి సమాచారం ను ఎస్ఈలు తనకు అందజేస్తే



డేటాబేస్ ద్వారా ఎన్నికల సంఘానికి నివేదించడం జరు గుందన్నారు. ఎలాంటి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగింకూడదని, ఒక వేళ నిబంధనలు ఉల్లంఘిస్తే పెనాల్టీ విధించ బడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎస్ఐఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా.రాజేశ్, సిటి ప్లానర్ వెంకన్న, సెక్రటరీ విజయలక్ష్మి, డిఎఫ్ఓ శంకర లింగం, డిప్యూటీ కమిషనర్ రవీందర్, హెచ్ఓ రమేష్, టిపిఆర్ఓ రాజేశ్ కుమార్, డిసిపి ప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అంటే ఓ నమ్మకం పేదల విశ్వాసం

## నమ్మి చేరిన వారికి కాపాడుకునే జిమ్మేదారి నాది

## ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో భారీ చేరికలు

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 09, ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్ నాయకత్వాన ఎమ్మెలేనయ నరేందర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై సోమవారం కాంగ్రెస్, బిజెపి నుంచి 13వ డివిజన్ యూత్ నాయకులు దేవర విజయ్ కుమార్ చిన్న, చింతం రాజేష్, దడిగల దేవకృష్ణ రెడ్డి, మన్నాటి శేఖర్,





దాయిద ఇమన్యుయల్, సమియల్ రాజ్, నిల్సన్ సిద్దు, హరీష్, కూతటి సందీప్, కొత్తకొండ ఆదిత్య, వెంకట్, రమేష్, పృద్వీదర్ రెడ్డితో పాటు సుమారు 50 మంది యువ నాయకులు ఏక శిలా కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక కార్పొరేటర్ సురేష్ జోషి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో వారంతా బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా జిల్లా కేంద్రం, నూతన కలెక్టరేట్ బస్‌స్టేషన్, మెయిన్ రోడ్లతో పాటు అంతర్గత సిసి రోడ్డు పూర్తి చేసి ఉద్యోగ ఉపాధి అవకాశం కోసం ప్రయత్నం చేయగా సిఎం కేసార్ పెద్ద మనసుతో మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసి ఇప్పటికే మూడు కంపెనీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తనకుఅవకాశం ఇచ్చిన 5 సంవత్సరాల్లో రెండు సంవత్స రాలు కరోనాలో పోగా మిగిలిన కొద్ది కాలంలో కని, విని ఎరుగనిరీతిలో నియోజ వర్గాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ఎన్నికలు రాగానే చాలామంది వస్తారని వారి కల్లబొల్లి మలాటలకు మోస పోవద్ద న్నారు. మరోసారి తనకు ఓటేస్తే వరంగల్ రూపు రేఖలు మార్చ వచ్చని అన్నారు. మొన్న కేటిఆర్ వచ్చినపుడు కంపెనీ కావాలని అడిగినపుడు ఎన్నికల అయిన తర్వాత రెండు కంపెనీలు నెలకొల్పి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ డివిజన్‌లో సుమారు 180 గృహ లక్ష్మి, డబుల్ బెడ్‌రూమ్స్ రాబోతున్నాయ న్నారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ సురేష్ జోషి, డివిజన్ అధ్యక్షులు యాకూబ్, షాదీఖానా చైర్మన్ ఆజం, ఏక శిలా కాలనీ అధ్యక్షులు కంభంపాటి వెంక టేశ్వర్లు, సెక్రటరీ ఇమాన్యుయల్, ఆసీఫ్, హిజాబ్, వహీద్, డివిజన్ నాయకులు, ముఖ్య నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కరాటే ఛాంపియన్ షిప్‌లో బంగారు పతాకం సాధించిన మదర్స్‌ల్యాండ్ విద్యార్థి

### -విద్యార్థిని అభినందించిన చైర్మన్

*నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

ఇండియన్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2023 పోటీలలో మందర్స్ ల్యాండ్ హైస్కూల్‌కు చెందిన నాడెం తేజ బంగారు పతకాన్ని సాధించారు.ఈ సందర్భంగా హైస్కూల్ చైర్మన్ పాశికంటి రమేష్ విద్యార్థినిని అభినందించారు.ఈ నెల 9న ముంబైలోని అందేరి స్పోర్ట్స్ ఆడిటోరియంలో ఇంటర్నేషనల్ 2వ ఓపెన్ కరాటే ఛాంపియన్ పోటీలను నిర్వహించగా జూనియర్ క్యాటగిరి 11 సంవత్సరాల విభాగంలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించారు.అత్యంత ప్రతిభను కనబరిచిన తేజను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీత, ఉపాధ్యాయులు దామోదర్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, చంద్రమౌళి, మిత్య, శివకృష్ణ, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## భారతసైన్యంలో సెలెక్ట్ అయిన మోహన్‌నాయక్

*మహబూబాబాద్, అక్టోబర్10, ప్రభాతవార్త*



జిల్లాలోని గూడూరు మండలం దుబ్బగూడెం తండాకు చెందిన విద్యార్థి నునావత్ మోహన్ నాయక్ ఎంపిక కాగా మంగళ వారం జిల్లా కలెక్టర్, ఎస్పి, రీజనింగ్, మెంటల్ ఎబిలిటి ఫ్యాకల్టీ అజ్మీర బద్రికుసుమలు అతన్ని శాలువాతో సత్క రించారు. మోహన్‌నాయక్ భవి ష్యత్తులో భారత దేశ సైన్యంలో మరింత విశిష్ట సేవలను అందించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తల్లి దండ్రులకు మంచి పేరుప్రఖ్యాతలు తీసుకరావాలన్నారు. అతన్ని ఆదర్శంగా తీసుకొని హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల బిడ్డలు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరో హించాల న్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రోజానీల, హాస్టల్ వార్డెన్ యాలాద్రి, శ్రీనివాస్, బానోత్ శేఖర్, యాకుబ్, నరేష్, లోకేష్, శ్రీకాంత్, సురేష్, ఏఎన్ఎం వాణి, వర్కర్లు వీరన్న, నాగరాజు, శాంతి, విజయపాల్గొన్నారు.

## విజిలెన్స్, మానిటరింగ్ బృందం ఏర్పాటు

*మహబూబాబాద్, అక్టోబర్10, ప్రభాతవార్త*



రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా జిల్లాలో విజిలెన్స్, మానిటరింగ్ బృందాన్ని మంగళవారం ఏర్పాటు చేసినట్లుగా జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాస్థాయి సీజ్ డిస్పోజల్ కమిటీని నియమించడం జరిగిందన్నారు. సరిహద్దుల్లో నిఘాను పటిష్టం చేయాలని నేషనల్ హైవేలో చెక్‌పోస్టులలో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాస్థాయి నిర్భంద, నిర్మూలన కమిటీలో కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ మహేందర్ నెం.8897252099, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి కిరణ్‌కుమార్ నెం.9347363340, లీడ్‌బ్యాంక్ మేనేజర్ సత్య నారాయణ మూర్తి నెం.9849659993, గోపినాథ్, జిల్లాస్థాయి నగదు జప్తు నిర్మూలన కమిటీ రోజువారి అమలులో ఉన్న నిబందనల ప్రకారం వివిధ బృందాలు సమర్పించిన నివేదికలను తెలియజేయాలన్నారు.

## మేడారంకు కేంద్ర మంత్రి రాక ...!

### -నేడు విస్తృత స్థాయి సమావేశం నిర్వహణ

### -సభ ప్రాంగణాన్ని పరిశీలించిన జిల్లా కమిటీ

### -కేంద్ర మంత్రితో పాటు ఈటెల రాజేందర్, దరికపాటి మోహన్‌రావు జాతర ప్రాంగణానికి రాక

*మేడారం, ప్రభాతవార్త :*

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీ కేంద్ర మంత్రులు మేడారాన్ని సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. బిజేపీ జిల్లా కమిటీ అధ్యక్షుడు చింతలపుడి భాస్కర్‌రెడ్డి, ఆయనతో పాటు కమిటీ సభ్యులు మేడారాన్ని సందర్శించారు. దేవతల దర్శనం అనంతరం కార్యకర్తలతో మాట్లాడారు. బుధవారం రోజున కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, స్ట్రీరింగ్ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్, గరికెపాటి మోహన్‌రావు మేడారం వస్తున్నారని సమ్మక్క సారలమ్మ దేవతల దర్శనం అనంతరం జాతర ప్రాంగణంలో కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఈటెల రాజేందర్, గరికెపాటి మోహన్‌రావులు వస్తున్నందున మండలం పరిధిలోనే కాకుండా ములుగు జిల్లా పరిధిలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర మంత్రి మేడారం రాకతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొండూరి నరేష్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంగ హనుమంతరెడ్డి, మండల కమిటీ ప్రెసిడెంట్ మల్లెల రాంబాబు, మండల ఉపాధ్యక్షుడు సిద్దబోయిన పాపారావు, మండల కార్యదర్శి మేడిశెట్టి పురుషోత్తం, మండల ప్రధాన కార్యదర్శి కొండబత్తుల లక్ష్మణ్‌రావు, నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

